# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 82 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -24- మార్చి- 2025


## ఏపీ ప్రభుత్వానికి భారీ విరాళం అందించిన డాక్టర్ నార్నే శాంతారావు

### 'అన్న క్యాంటీన్'కు భారీ విరాళం

★ఏపీలో కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిన సందర్భంగా నారా భువనేశ్వరి

★పేదలకు రూ. 5 లకే అన్నం పెట్టాలనే ఆలోచనకు...

★అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నాను"



దివంగత పారిశ్రామికవేత్త నార్నే రంగారావు జ్ఞాపకార్థం ఆయన అర్ధాంగి డాక్టర్ శాంతారావు నార్నే, 'అన్న క్యాంటీన్'కు భారీ విరాళం ప్రకటించారు. ఇవాళ సీఎం చంద్రబాబును కలిసిన డాక్టర్ నార్నే శాంతారావు రూ. 1,00,01,016 చెక్ ను అందించారు. ఈ సందర్భంగా నార్నే శాంతారావు మాట్లాడుతూ... ఏపీలో కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిన సందర్భంగా నారా భువనేశ్వరి గారు

2లో

## ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశాం: మంత్రి తుమ్మల

●రూ.2 లక్షల వరకున్న పంట రుణాలన్నింటినీ మాఫీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

●బీఆర్ఎస్ హయాంలో రెండుసార్లు రుణమాఫీ పేరుతో రైతులను వంచించిన తీరును తెలంగాణ సమాజం గుర్తించిందని

●ఈదురుగాలుల కారణంగా జరిగిన పంటనష్టంపై వివరాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.

●రుణమాఫీ చేయడం వల్ల రైతులపై రూ. 2,630 కోట్ల అధిక వడ్డీ భారం పడిందని గుర్తు చేశారు.



వివరాలు 2లో..

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో అస్తవ్యస్త ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకున్న పంట రుణాలన్నింటినీ మాఫీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు. 25,35,964 మంది రైతులకు సంబంధించిన రూ. 20,616.89 కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు ఆదివారం

## తులం బంగారం అని మోసం చేశారు: హరీశ్ రావు



2

●తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్న హరీశ్

●తమ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చారని మండిపాటు

●ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ

## ఆయనకు నాపై చాలా కోపం..

●కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఆరోపించారు.

●2019 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విడదల రజిని వైసీపీలో చేరారు

●తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



2లో

గుంటూరు, మార్చి 23: కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఆరోపించారు. రెడ్‌బుక్‌లో తనను టార్గెట్ చేశారన్నారు. అందులో భాగంగానే తనపై అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. తనపై ఫిర్యాదు చేసిన వారిని తానెప్పుడూ చూడలేదని చెప్పారు. తనపై ఏసీబీ కేసు నమోదు చేయడంతో.. ఆదివారం గుంటూరులో

## విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### - 12 చోట్ల పైవంతెనలు, 35 పైగా రహదారులు

●మళ్లీ రూపుదిద్దుకుంటున్న విశాఖ బృహత్తర ప్రణాళిక - సుమారు రూ.500 కోట్లతో 35 పైగా రహదారుల ప్రతిపాదన

●విశాఖ నగర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.

●విశాఖలో 12 చోట్ల పైవంతెనల ప్రతిపాదన ఉంది. ఇది కార్యరూపం దాల్చేందుకు నిధుల సమీకరణ పెద్ద సవాలుగా మారింది.




2

విశాఖ నగర విస్తరణ, రహదారుల బృహత్తర ప్రణాళిక మళ్లీ రూపుదిద్దుకుంటోంది. 2041 అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌కు కూటమి ప్రభుత్వం రూపకల్పన చేస్తోంది. సుమారు 500 కోట్ల రూపాయల వ్యయంతో 35పైగా రహదారులను ఇందులో ప్రతిపాదించనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా విశాఖ నుంచి జరిగే అభివృద్ధి

## కూటమి ప్రభుత్వ రథానికి మనమే చక్రాలం



2లో

జనసేన ఎమ్మెల్యేల అంతర్మథనం

విజయవాడలో రహస్య సమావేశం

మనం లేకుంటే చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు అయ్యేనా..

కూటమి విజయానికి మనమే కారణం అయ్యాం... మనం లేకుంటే చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు అయ్యేనా.. ఆయన సీఎం అయ్యేనా.. కాపులంతా గంపగుత్తగా ఓట్లేయకపోతే కూటమికి ఇంత మెజారిటీ ఎలా వస్తుంది.. ఇన్ని సీట్లు ఎలా వస్తాయి..ఈ కూటమి ప్రభుత్వ రథానికి


## పోలవరానికి సీఎం చంద్రబాబు

●రాజధాని అమరావతి, పోలవరంప్రాజెక్ట్ పనుల వేగం పుంజుకున్నాయి.

●రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

●చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది.

● రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది



వివరాలు 2లో..

అమరావతి, మార్చి 23: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్‌ను మరోసారి సందర్శించనున్నారు. మార్చి 27వ తేదీ ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు పోలవరం చేరుకుంటారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఆయన ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. అనంతరం పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించి.. ప్రాజెక్ట్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3.00 గంటలకు ఆయన పోలవరం ప్రాజెక్ట్ సైటును సందర్శించనున్నారు.



## శరవేగంగా సాగుతున్న పనులు

●పీ4 కార్యక్రమానికి వేదికకానున్న రాజధాని అమరావతి

●వెలగపూడి సచివాలయం వెనుక వేదిక ఏర్పాటుకు నిర్ణయం

●రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలు ఇందుకోసం అర్హులని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న పీ4 కార్యక్రమానికి రాజధాని అమరావతి వేదిక కానుంది. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది రోజు సాయంత్రం ఈ విధానాన్ని ప్రారంభించేందుకు భారీ ఎత్తున సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే దీని లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఈ విధానం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అమరావతిలోని సచివాలయం ఒకటో బ్లాక్ వెనుక ఎన్9 రహదారికి పశ్చిమాన వేదికను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది పేదల చొప్పున దాదాపు 10,000ల మంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అందుకు తగ్గట్లు 50 ఎకరాల విస్తీర్ణంలో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ కంప తొలగింపు పనులను శనివారం సాయంత్రం ప్రారంభించారు. గుంటూరు జిల్లా యంత్రాంగం, సీఆర్డీఏ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అట్టడుగున ఉన్న పేదల సాధికారతకు ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని రూపొందించింది.

## తులం బంగారం అని మోసం చేశారు: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

తమ ప్రభుత్వంలో తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని... ఇప్పటి వరకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గతంలో తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి... తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఈరోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం అంటూ ప్రజలను మభ్యపెట్టారని... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని విమర్శించారు. చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారిని చులకనగా చూడొద్దని... టాటా, బిర్లా వంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న ఉద్యోగాలతోనే వారి జీవితాలను ప్రారంభించారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని అందరూ గొప్ప స్థితికి ఎదగాలని సూచించారు. సిద్దిపేటలోని కేసీఆర్ నగర్ కు చెందిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించిందని ప్రశంసించారు.

## శరవేగంగా సాగుతున్న పనులు

మొదటి పేజి తరువాయి

సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం సహా సాయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనే ఈ పథకం ఉద్దేశం. మొదట ఎంపిక చేసిన 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేయనుంది. ఇందులో 5869 కుటుంబాలు ఉండనున్నాయి. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలు ఇందుకోసం అర్హులని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అదేవిధంగా పీ4 పాలసీపై ప్రజల నుంచి ప్రభుత్వం సలహాలు సేకరిస్తోంది. స్వర్ణాంధ్ర-2047 సాకారంలో భాగంగా వెబ్‌సైట్‌తో పాటు ఓ క్యూఆర్ కోడ్‌ను సైతం సర్కార్ అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు తమ అభిప్రాయాలను ఈ కోడ్ స్కాన్ చేయటం ద్వారా కానీ, వెబ్‌సైట్ ద్వారా కానీ పొందుపరుస్తున్నారు. తొలుత లాగిన్ అవగానే ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి నినాదంతో పేదరిక నిర్మూలన-పీ4 విధానంపై అభిప్రాయ సేకరణ పత్రం వస్తుంది. అనంతరం కిందకు వెళ్లగానే పేదరిక నిర్మూలనకు ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా 11 ప్రశ్నలు ఇచ్చి చివరగా తమ సలహాలు ఇవ్వాలి. వీటన్నింటినీ పూరించి పత్రాన్ని సమర్పించగా అందుకు ఆయా అభిప్రాయాలు తెలిపిన వారికి వారి పేర్లతో జీరో పావర్టీ- పీ4 అనే ప్రశంసా పత్రం వస్తుంది.

### ఏపీ ప్రభుత్వానికి భారీ విరాళం

## అందించిన డాక్టర్ నార్నే శాంతారావు

మొదటి పేజి తరువాయి

కోటి రూపాయల విరాళం ఇవ్వడం తనకు స్ఫూర్తినిచ్చిందని డాక్టర్ శాంతారావు ఈ సందర్భంగా తెలిపారు. నార్నే రంగారావు గారు మరణించడానికి ఒకరోజు ముందు కూడా ఈ విరాళం గురించి గుర్తు చేశారని ఆమె అన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "నార్నే రంగారావు మరణానంతరం తన కుమార్తె, నార్నె ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేష్ కుమార్‌తో కలిసి వచ్చి శాంతారావు గారు ఈ విరాళాన్ని సీఈవో నార్నె గోకుల్ తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. పేదలకు రూ. 5 లకే అన్నం పెట్టాలనే ఆలోచనకు... ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. ఎంతో నిజాయతీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు గారు కాలం చేయడానికి ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ.... అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

### ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశాం: మంత్రి తుమ్మల

మొదటి పేజి తరువాయి


ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల వల్ల రుణమాఫీకి నోచుకోని అర్హులైన రైతులను ఈ పథకం కిందకి తీసుకొచ్చే విధంగా 3 నెలల పాటు అధికారులు ఇంటింటికి తిరిగి సమాచారం సేకరించి, చివరి విడతగా 3,13,896 మంది రైతులకు రూ. 2,747.67 కోట్లు రుణమాఫీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండుసార్లు రుణమాఫీ పేరుతో రైతులను వంచించిన తీరును తెలంగాణ సమాజం గుర్తించిందని పేర్కొన్నారు. 2014లో రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చి, అందుకోసం నాలుగు సంవత్సరాల సమయం తీసుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అన్నారు. విడతల వారీగా రుణమాఫీ చేయడం వల్ల రైతులపై రూ. 2,630 కోట్ల అధిక వడ్డీ భారం పడిందని గుర్తు చేశారు.

### గ్రామాలవారీ పంట నష్టం వివరాలివ్వండి

రాష్ట్ర వ్యాప్తంగా శుక్ర, శనివారాల్లో సంభవించిన వడగండ్ల వాన, ఈదురుగాలుల కారణంగా జరిగిన పంటనష్టంపై వివరాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు వెంటనే గ్రామాలవారీ పంట నష్టంపై సర్వే చేసి వివరాలు అందజేయాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, ప్రస్తుతానికి అందిన వివరాల ప్రకారం రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని 11వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమికంగా తేల్చారు. తుమ్మల తాజా ఆదేశాలతో పూర్తి స్థాయి పంటనష్టం వివరాలు సేకరించే పనిలో వ్యవసాయ శాఖ యంత్రాంగం నిమగ్నం కానుంది.

## స్వాతంత్య్ర సమరంలో యువవీరులు

షహీద్ దివస్.. నేడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల అమర త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన ఆ ముగ్గురు వీరులను నాటి వలస పాలకులు అన్యాయంగా ఉరికంబం ఎక్కించారు. చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరిని కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు మార్చి 23. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతంకావాలని పరాయి పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికంబానికి బలిచ్చారు. భరతమాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి, దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడ్ని షహీద్ భగత్‌సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్‌సింగ్ చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు. దైనిక్ అర్జున్, ప్రతాప్ లాంటి పత్రికల్లో కొంతకాలం పనిచేసిన భగత్‌సింగ్‌కు ఆ సమయంలోనే గణేశ్ విద్యార్థి, బటుకేశ్వరదత్ లాంటి విప్లవకారుల సహచర్యం లభించింది. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్య్రం సిద్ధించగలదని భావించిన భగత్‌సింగ్ 'నౌ జవాన్ భారత్ సభ'ను 1924లో స్థాపించారు. భగత్‌సింగ్, సుఖదేవ్, భగవతీచరణ్‌లు ఆ సమయంలో తమ రక్తంతో ప్రమాణపత్రంపై సంతకం చేశారు. అప్పుడే కాన్పూర్‌లో వరదలు రావడంతో, సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న భగత్‌సింగ్‌కు చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. తరువాతి కాలంలో వారు ప్రాణస్నేహితులుగా మారారు. నౌ జవాన్ భారత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్య్ర కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి అరాజకవాదం, సామ్యవాదాలకు ఆకర్షితుడయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకడుగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా భగత్‌సింగ్ అఖండ భారతావని మద్దతును కూడగట్టుకున్నాడు. పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్‌సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్ హాల్‌లో పొగ బాంబు విసరడంతో భగత్‌సింగ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తమ స్వాతంత్య్ర కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్‌సింగ్‌తో పాటు సుఖదేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలో బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరుల ప్రధానోద్దేశం. అయితే దీన్ని మాత్రం తీవ్రంగా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసు నుంచి బయటపడేయడానికి భగత్‌సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను



వారించిన భగత్‌సింగ్ దాని వల్ల ప్రయోజనం ఉండదని ఖండితంగా చెప్పాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలియజేశారు భగత్‌సింగ్. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధారించి ఉరికంబం ఎక్కించింది. మార్చి 23న సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరితాడును ముద్దాడి, ప్రాణత్యాగం చేశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరి శిక్ష అమలు చేయకూడదు. అందుకే వారి మృతదేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నది తీరాన దహనం చేశారు. మృతదేహాలు ప్రజల కంటబడితే ఉపద్రవం ముంచుకొస్తుందనే ఇలా చేశారు. ఈ యువకిశోరాల త్యాగం ఎప్పటికీ వృథా కాదు. అమరవీరుల్లారా, ఎల్లవేళలా మీరు ప్రతి భారతీయ గుండెల్లో ఉంటారు.

# పోలవరానికి సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



అనంతరం మధ్యాహ్నం 3.15 గంటకు విజయవాడకు సీఎం చంద్రబాబు తిరుగు ప్రయాణం కానున్నారు. ఇక అదే రోజు.. అంటే గురువారం సాయంత్రం ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఆ తర్వాత ఉండవల్లిలోని తన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకొనున్నారు. కూటమి ప్రభుత్వం కోలువు తిరిన తర్వాత.. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా ఇప్పటికే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం సైతం ఇతోధికంగా సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ పురోగతిపై జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఇక 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం సైతం ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులను సమీక్ష నిర్వహించేది. దీంతో సోమవారాన్ని పోలవారంగా నాటి ప్రభుత్వం పరిగణించేది. ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత వరకు వచ్చిందంటే.. చెప్పే నాథుడే లేకుండా పోయారు. ఆ ప్రభుత్వ హయాంలో పని చేసిన ఇద్దరు జలవనరుల శాఖ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, అంబటి రాంబాబులు మాటలకే పరిమితమైన సంగతి అందరికి తెలిసిందే. 2024 మే, జూన్ మాసంలో జరిగిన ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రాజధాని అమరావతి, పోలవరంప్రాజెక్ట్ పనుల వేగం పుంజుకున్నాయి.

# ఆయనకు నాపై చాలా కోపం..

మొదటి పేజి తరువాయి



మాజీ మంత్రి విడదల రజినీ స్పందించారు. ఆ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. తానంటే నరసరావుపేట ఎంపీ ఎల్ శ్రీకృష్ణదేవరాయులకు చాలా కోపమని తెలిపారు. అది ఎందుకో తెలియదన్నారు. ఆ ఎంపీ ఆదేశాలతోనే తనపై కేసు పెట్టారని వివరించారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ పాలనలో భాగంగానే తనపై ఈ అక్రమ కేసు పెట్టారన్నారు. తనపై కేసు పెట్టిన వారు టీడీపీకి చెందిన వారేనని విడదల రజిని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయకపోయినా.. తనన ఇబ్బంది పెడుతున్నారన్నారు వైసీపీలో ఉన్నప్పటి నుంచి శ్రీకృష్ణదేవరాయకులకు తనపై కక్ష ఉందని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారని తెలిపారు. ఒక మహిళా ఎమ్మెల్యే కాల్ డేటా అడిగారని చెప్పారు. తనపై విజిలెన్స్ విచారణ చేయడానికి తానేం తప్పు చేశానని కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజినీ ప్రశ్నించారు. 2019 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విడదల రజిని వైసీపీలో చేరారు. అనంతరం చిలకలూరిపేట నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి.. గెలిచారు. అనంతరం వైఎస్ జగన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని.. ఆయన లోక్‌సభ పరిధిలోకి వస్తుంది. కానీ ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజినీ ఏ రోజు.. లోక్ సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయులను పట్టించుకోలేదు. సరికదా.. పల్నాడు జిల్లాలో విడదల రజిని వర్గం ఒకటి హల్ చల్ చేసేదనే ఓ చర్చ సైతం గతంలో సాగింది. సదరు వర్గం.. జిల్లాలో ఎవరినైనా ఐ డొంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరించేది. దీంతో ఈ వ్యవహారం కాస్తా పార్టీ అధినేత, నాటి సీఎం వైఎస్ జగన్‌తోపాటు సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డి చేరింది. వారు సైతం విడదల రజినికి మద్దతుగా మాట్లాడడంతో.. పలువురు నేతలు పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారనే ఓ ప్రచారం సాగింది. అందులోభాగంగా లావు శ్రీకృష్ణదేవరాయులు గత ఎన్నికలకు ముందే వైసీపీ గుడ్ బై చెప్పి..టీడీపీలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్ సైతం వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన అనంతరం ఆయన పట్ల వైసీపీ అధినేత వైఎస్ జగన్ వ్యవహరించిన వైఖరిని మీడియా ఎదుట ఎండగట్టిన సంగతి అందరికి తెలిసిందే.

# కూటమి ప్రభుత్వ రథానికి మనమే చక్రాలం

మొదటి పేజి తరువాయి



మనమే చక్రాలం..మనమే ఇరుసు..మనమే ఇంధనం కానీ ఇప్పుడు మనం కరివేపాకులం అయిపోయాం. పులుసులో ముక్కలం అయిపోయాం .. మనకు ఎక్కడ విలువ గౌరవం దక్కడం లేదు. దేనికోసం ఇంత త్యాగాలు చేయాలి అంటూ జనసేన ఎమ్మెల్యేలు మదన పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక భాగస్వామి.. అందులో 21 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. వారిలో పవన్ కళ్యాణ్ నాదెండ్ల మనోహర్ కందుల దుర్గేష్ ఈ ముగ్గురికి క్యాబినెట్లో స్థానం దక్కింది.. మిగతా 18 మంది వట్టి ఎమ్మెల్యేలు గానే ఉన్నారు. అయితే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు విలువ లేకుండా పోతుందని జనసేన బాధపడుతుంది.

### జనసేన ఎమ్మెల్యే కన్నా టిడిపి ఇంచార్జీ మిన్న

తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీని ఆ నియోజకవర్గాల్లో టిడిపి ఇన్చార్జిలకే అధికారులు గౌరవిస్తున్నారని వారి మాట వింటున్నారని తమకు ఏమాత్రం విలువ లేకుండా పోయిందని జనసేన ఎమ్మెల్యేలు ఆవేదన చెందుతూ కాసేపటి క్రితం విజయవాడలోని హోటల్లో సమావేశం అయ్యారు. దీనికి నాదెండ్ల మనోహర్ కొందరు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మనోహర్ తో ఎమ్మెల్యేలంతా ఈ విషయాన్ని మొరపెట్టుకున్నట్లు తెలిసింది. స్థానికంగా తమ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీని తమ మాటను పోలీసులు రెవెన్యూ పంచాయతీ అధికారులు ఎవరూ వినడం లేదని తెలుగుదేశం వారు చెబితేనే అక్కడ మాట చెల్లుబాటు అవుతుందని మనోహర్ ఎదుట వాపోయారు. మంత్రులుగా ఉన్న ఆ ముగ్గురికి నియోజకవర్గంలో కాస్త గౌరవం ఉన్నప్పటికీ మిగతా ఎమ్మెల్యేలు ఎవరికి ఇండిపెండెంట్గా పని చేసే అవకాశం దక్కడం లేదు. నియోజకవర్గాల పెద్ద పని ఏదైనా ఉంటే ఆ జిల్లా మంత్రి వద్దకు వెళ్లాల్సి వస్తుంది. పైగా ఆ మంత్రి కూడా లోకేష్ కంట్రోల్లో పనిచేస్తున్నారు. లోకేష్ కూడా జనసేన ను పెద్దగా పట్టించుకోకుండా జిల్లాల తన సొంత టీం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నారు. దీంతో అనివార్యంగా జనసేన నాయకులకు ప్రాధాన్యం తగ్గిపోతుంది. పలుచోట్ల వ్యాపారాల్లోనూ అక్రమ ఆదాయం తెలుగుదేశం జనసేన మధ్య పోటీ నెలకొన్న తరుణంలో తెలుగుదేశం వారు పలువురు జనసేన కార్యకర్తలను వెంటాడి కొట్టిన ఘటనలు ఉన్నాయి. ఇంత బతుకు బతికి ఇంటి వెనక చచ్చినట్లు తెలుగుదేశానికి ఊడిగించేయడం కోసమే తమ పార్టీ ఉందా.. సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని తెలుగుదేశం ఇన్చార్జిలకు అధికారులు గౌరవం ఇవ్వడం దానికి ఎంత అవమానం అన్నది ఈ సమావేశంలో వారంతా నాదెండ్ల మనోహర్ కు మొరపెట్టుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని తెలుగుదేశం పెద్దలతో మాట్లాడి సెటిల్ చేస్తే జిల్లాలో తమ గౌరవం నిలబడుతుందని అంతిమంగా పార్టీ కూడా బలపడే అవకాశం ఉంటుందని వారు చెప్పుకున్నారు. కానీ జనసేన బలపడాలని తెలుగుదేశం ఏ కోశానా కోరుకోదు. జనసేన బలం తమకు బలం కావాలని తెలుగుదేశం భావిస్తుంది తప్పితే జనసేన సొంతంగా తన కాళ్లపై తన నిలబడి పోటీ చేసే పరిస్థితి వస్తే తెలుగుదేశానికి ఎంత ఇబ్బంది అన్నది చంద్రబాబు లోకేష్ లకు తెలుసు. అందుకే ఎక్కడికి అక్కడ జనసేన నాయకులను కార్యకర్తలను తమ కాళ్ళ కింద పెట్టి ఉంచుతూ ఆయా ప్రాంతాల్లో తెలుగుదేశం క్యాడర్ను మాత్రమే గుర్తిస్తూ పనులు పథకాలు పైరవీలు అని వాళ్ల ద్వారా జరిగేలా చూస్తున్నారు. నియోజకవర్గాల్లో పనులు అంటూ జరిగితే తెలుగుదేశం వారి ద్వారానే జరగాలి లేదంటే లేదు. అంతేతప్ప జనసేన నాయకుడికి ఎక్కడా మర్యాద దక్కకూడదు అనే సింగల్ పాయింట్ ఏజెండాతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ఇదంతా తమకు అవమానంగా భావిస్తున్న జనసేన ఎమ్మెల్యేలు తమ గౌరవానికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత మీదే అంటూ మనోహర్ మీద ఒత్తిడి తెచ్చారు. మరోవైపు లోకేష్ కూడా పవన్ కళ్యాణ్ శాఖను సైతం హైజాక్ చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇదంతా జనసేన మనుగడకు.. భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని వారు కలవరపడుతూ దిద్దుబాటు చర్యలకు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఏ స్థాయి ఫలితాలు ఇస్తుందో చూడాలి.

## విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ - 12 చోట్ల పైవంతెనలు, 35 పైగా రహదారులు

మొదటి పేజి తరువాయి




నంతటిని దృష్టిలో పెట్టుకుని ఈ అంతర్గత రహదారులనూ తీర్చిదిద్దనున్నారు. విశాఖ నగర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. గత వైఎస్సార్సీపీ హయాంలో రూపొందించిన అస్తవ్యస్త మాస్టర్ ప్లాన్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించనుంది. నగరం నుంచి నేరుగా శివారు ప్రాంతాలకు చేరుకునేలా ఉత్తరాంధ్ర జిల్లాలతో నగరాన్ని అనుసంధానించేలా బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. అంతర్గతంగా రహదారులను విస్తరించడం కాకుండా నగరాన్ని అటు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే మార్గాలన్నింటినీ గ్రీన్‌ఫీల్డ్ రహదారులుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రహదారుల అనుసంధానం: విశాఖలోని జాతీయ రహదారి, అనకాపల్లి - ఆనందపురం 6 లైన్ల జాతీయ రహదారితో విశాఖ జిల్లాలో 11 రహదారులను అనుసంధానించనున్నారు. విజయనగరం జిల్లాలోని 6 రహదారులను వీటితో అనుసంధానిస్తున్నారు. జాతీయ రహదారుల సంస్థతో సమన్వయం ద్వారా వీటిని సాకారం చేయనున్నారు. విశాఖలో 12 చోట్ల పైవంతెనల ప్రతిపాదన ఉంది. ఇది కార్యరూపం దాల్చేందుకు నిధుల సమీకరణ పెద్ద సవాలుగా మారింది. ఇదే సమయంలో మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధులు రాబట్టడం ఒక లక్ష్యంగా ఉంది. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం 23 రహదారులు ప్రతిపాదిస్తే అందులో 15 రహదారులు అత్యవసరంగా చేపట్టాల్సినవిగా నిర్ణయించారు. వీటికి సంబంధించి నగరంలో భారీ ట్రాఫిక్‌ను నియంత్రించడం, చుట్టుపక్కల ఫీడింగ్ ఏరియాల నుంచి రావాల్సిన ట్రాఫిక్‌ను సాఫీగా హ్యాండిల్ చేసే విధంగా రహదారుల అభివృద్ధిని ఇందులో పొందుపరిచారు. నగరంలో ఇప్పటికే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ కష్టసాధ్యంగా మారుతోంది. ఈ తరుణంలో బృహత్తర ప్రణాళిక సాధ్యమైనంత త్వరగా కార్యరూపం దాలిస్తే ప్రయోజనం అధికంగా ఉంటుందని నగర వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మారుస్తోంది... మరో ఉదయం TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# ఇందిరమ్మరాజ్యంలో ఇదేమి న్యాయం?

హైద్రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన లేదా ఆ విశ్వవిద్యాలయ పరిధిలో గత ఐదు దశాబ్దాలుగా ఉన్న నాలుగువందల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం మా లాంటి వాళ్ళని కలవరపెడుతున్నది. రెండున్నర దశాబ్దాలు అధ్యాపకుడిగా బోధన చేయడం వల్ల కూడా ఆ విశ్వవిద్యాలయం పట్ల ఒక ఆత్మీయత, అభిమానం ఏర్పడ్డాయి. ఆ కాలంలో పనిచేసిన చాలామంది నాలాగే ఆశ్చర్యపోతున్నారు. ఇది విశ్వవిద్యాలయ స్వంత సమస్య కాదు, విశాల సమాజానికి, విద్యారంగానికి, విశ్వవిద్యాలయాల భవిష్యత్తుకి, తెలంగాణ సమాజ అస్తిత్వానికి సంబంధించిన సమస్య. హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా ప్రాంతంలో తీవ్రంగా జరిగిన ఉద్యమాల పురిటి నొప్పుల నుండి ఇది పుట్టింది. 1960 చివరలో తెలంగాణ ఉద్యమం, అలాగే 70లలో జరిగిన జై ఆంధ్ర ఉద్యమాలకు పరిష్కారంగా అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసుకున్నది (సిక్స్ పాయింట్ ఫార్ములా). ఈ ఒడంబడిక అమలులో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా దీనికి 32వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించారు. ఈ ఆరు అంశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం రెండవ పాయింట్‌లో చేరింది. బహుశా భారత రాజ్యాంగంలో ప్రస్తావింపబడని ఒకే ఒక్క విశ్వవిద్యాలయం హైదరాబాద్ విశ్వవిద్యాలయం. ఈ విశ్వవిద్యాలయంలో ఏ మార్పులు చేయాలన్నా బహుశా 32వ రాజ్యాంగ సవరణను సవరించవలసి ఉంటుంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి 1973లో రూపకల్పన జరిగింది. ప్రొ. గురు బక్స్‌సింగ్‌ను మొదటి వీసీగా నియమించారు. విశ్వవిద్యాలయానికి సరోజినీ నాయుడు నివసించిన గోల్డెన్ త్రెషోల్డ్‌ని ఆ కుటుంబం చాలా ఉదారతతో ఇచ్చింది. ఇక్కడ గాంధీ నాటిన ఒక మొక్క కూడా విలువైన జ్ఞాపకంగా ఉంది. విశ్వవిద్యాలయ నిర్మాణానికి కావలసిన భూమిని ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. మొదట మొహదీపట్నం దగ్గర ఉన్న దాదాపు 800ల ఎకరాల కంటోన్‌మెంట్ భూమి ఇవ్వచూపారు. మొదటి వీసీ ఒక విశిష్టమైన విశ్వవిద్యాలయ నిర్మాణం కావాలంటే కనీసం రెండువేల ఎకరాలు కావాలని ప్రతిపాదించినప్పుడు రెండువేల రెండువందల ఎకరాలను కేటాయించారు. వీసీ ఒక కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ కాంపౌండ్ వాల్‌కి ఇంత ప్రాధాన్యం ఏమిటని అప్పటి రిజిస్ట్రార్ జార్జిని అడిగితే, 'పంజాబీలకు భూమి విలువ తెలుసు. ఇది అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసి ఉంటుందని ఆయన భావిస్తున్నారు' అన్నాడు. ఇప్పుడు ఆలోచిస్తే గురు బక్స్‌సింగ్ ఎంత దూరదృష్టిగలవారో అర్థమవుతుంది. ఇందిరాగాంధీ ప్రత్యేక శ్రద్ధ వల్ల, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూమిని ఇవ్వడం వల్ల, ఈ భూమిని రిజిస్టర్ చేయించాలని కాని, లీజ్ డీడ్ చేసుకోవాలని కానీ ఎవ్వరికీ అనిపించలేదు. ఒక్కసారి ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి స్థలం ఇచ్చాక మళ్లీ దాంట్లో చేయి పెడుతుందని ఎవ్వరూ ఊహించలేదు. హైదరాబాద్ నగరం చాలా వేగంగా విస్తరించడం, ప్రైవేటు ముఠాలు పుట్టుకరావడం ఒక విషాదం. బహుశా భారతదేశంలో ఏ పట్టణానికి కూడా ఇంత ప్రభుత్వ లేదా ప్రజల భూమి లేదు. నిజాం రాజ్యంలో హైదరాబాద్ చుట్టూ భూమి సర్ఫెఖాస్ అంటే రాజ్యానికి చెందిన భూమి. దేశ విభజన తర్వాత చాలామంది నవాబులు పాకిస్థాన్‌కు వెళ్ళడంతో వాళ్ళు వదిలేసిన భూమి, పెద్ద పెద్ద ప్యాలెస్‌లు ప్రభుత్వపరమయ్యాయి. భాషా రాష్ట్రాలు ఏర్పడ్డ తర్వాత ఏ ప్రభుత్వరంగ సంస్థకైనా భూమి ఏ రాష్ట్రం వారు ఇస్తారూ అంటే ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉండేది. అందుకే హైదరాబాద్‌లో ఎన్నో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు వెలిసాయి. మొదట్లో ప్రభుత్వ భూమి హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకమైన పాత్ర నిర్వహించింది. పందొమ్మిది వందల ఎనభై, తొంభైలలో ఆర్థిక సంస్కరణల ముద్దు పేరుతో అభివృద్ధి దిశ పూర్తిగా మారింది. ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ ప్రభంజనం వీచడంతో, అంతకాలంగా ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి అనే ప్రజాస్వామ్య భావన క్రమక్రమంగా క్షీణించి పాలకుల ఆలోచనని, అవగాహనను ఆక్రమించుకున్నది. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు నయానా, భయానా ఆక్రమించుకొనడం హైదరాబాద్ నగర స్వరూప స్వభావాలను, రూపురేఖలను మార్చివేసింది. భూదాహం విపరీతంగా పెరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో ఎన్నో నినాదాలు వచ్చినా 'ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి' ఒక నినాదంగా మారలేదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో కేసీఆర్‌తో సహా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ పదవులకు రాజీనామా చేయడంతో హైదరాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థులు వారికి అభినందన సభ నిర్వహించారు. ఆ సభలో కేసీఆర్, జయశంకర్, నేను ముగ్గురమే ప్రసంగించాం. ఈ ప్రసంగంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో జోక్యం చేసుకోవద్దని, దీనిని హైదరాబాద్ ఉమ్మడి సంస్కృతిలో భాగంగా భావించాలని కోరినపుడు కేసీఆర్ స్పందిస్తూ, విశ్వవిద్యాలయ ప్రతిపత్తిని కాపాడుతామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయన ప్రభుత్వం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. ఒక సందర్భంలో కేటీఆర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి అంత భూమి ఎందుకు అని అడిగితే, "మీరు విదేశాలలో కూడా ఉన్నారు కదా. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి ఎనిమిదివేల ఎకరాల భూమి ఉంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ఐదువేల ఎకరాలు ఉంది. విశ్వవిద్యాలయం అంటే కేవలం భవనాలే కాదు, విద్యార్థులు నిరంతరంగా ప్రకృతిలో జీవించడం వల్ల వాళ్ళ ప్రాపంచిక దృక్పథం పరిధి పెరుగుతుంది. ప్రకృతి సంపద పిల్లల సంతోషానికి కూడా దోహదపడుతుంది," అని చెప్పవలసి వచ్చింది.

# నిరీక్షణ ఫలించిన క్షణం...



మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టు 'రాశి చక్రగతులలో/రాత్రిందివాల పరిణామాలలో/ బ్రహ్మాండ గోళాల పరిభ్రమణాలలో/ కల్పాంతాలకు పూర్వం కదలిక పొందిన/ పరమాణువు సంకల్పంలో...' ప్రభవించిన మానవుడు మరోసారి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. కేవలం ఎనిమిది రోజులని భావించింది కాస్తా 286 రోజులపాటు అంతరిక్షంలో ఉండిపోక తప్పని వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, వారిని వెనక్కి తీసుకురావడానికి వెళ్ళిన మరో ఇద్దరూ నిర్దేశించిన సమయానికల్లా క్షేమంగా, సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడం సంక్లిష్టమైన సవాళ్లపై విజ్ఞాన శాస్త్రం సాధించిన అపూర్వ విజయం. మెక్సికో జలసంధి కెరటాల్లో వారిని తీసుకొచ్చిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ కాప్స్యూల్ తేలియాడుతుండగా డాల్ఫిన్ల గుంపు దాని చుట్టూ వలయాకారంలో స్వాగతిస్తున్నట్టు తిరుగాడటం ఆహ్లాదాన్ని పంచింది. మంగళవారం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)ను వీడి దాదాపు 16 గంటలు ప్రయాణించి భారత కాలమానం ప్రకారం తెల్లారు జామున 3.30కి చేరు కున్నారు. అంతరిక్షానికి రాకపోకలు సాగించటం, అక్కడున్నన్నాళ్లూ నిరంతర పరిశోధనల్లో నిమ గ్నులు కావటం ఒక అనుపమానమైన, అసాధారణమైన విన్యాసం. ఎంతో ఏకాగ్రత, మరెంతో ఆత్మ విశ్వాసమూ, ఓరిమి ఉంటే తప్ప ఆ పరిశోధనలు పరిపూర్తి చేయటం కష్టం. ఎంతో ఇరుకైన ఒక చిన్న స్థలాన్ని మిగిలిన వారితో పంచుకోక తప్పక పోవటం సామాన్య విషయం కాదు. నిరుడు జూన్ 5న అంతరిక్షయానం ప్రారంభం కాగా, ఆ మరునాడు అక్కడికి చేరుకుని ఐఎస్ఎస్‌లో ఈ వ్యోమ గాములు పని ప్రారంభించారు. సునీత ఇప్పటికే మూడుసార్లు అంతరిక్షయానం చేయటంతో పాటు ఒక దఫా ఐఎస్ఎస్ కమాండర్‌గానూ వ్యవహరించారు. సునీత, బుచ్ అంతరిక్షంలో చిక్కుకుపోయారనటాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగీకరించటం లేదు. వారిని సురక్షితంగా దించేందుకు అనువైన సమయం కోసం ఎదురుచూశామంటున్నది. వారికున్నంత ఆత్మవిశ్వాసం సాధారణ ప్రజలకుండదు. అందుకే సునీత రాక కోసం మానవాళి మొత్తం ఆదుర్దా ప్రదర్శించింది. అంతరిక్షయానం ఎనిమిది రోజులే అనుకుని వెళ్లి తొమ్మిది నెలలు ఉండక తప్పక పోవటమంటే అది వారి మానసిక స్థితిని మాత్రమే కాదు... శారీరక స్థితిగతులనూ ప్రభావితం చేస్తుంది. కేవలం ఎనిమిది రోజులకోసమైతే వారు సాధారణ వ్యాయామంతో సరిపెట్టుకోవచ్చు. అసలు చేయక పోయినా ఫరవాలేదంటారు. కానీ ఇంత సుదీర్ఘకాలం అక్కడ కొనసాగాలంటే మాత్రం శరీ రాన్ని బాగా కష్టపెట్టాలి. సుదీర్ఘ వ్యాయామం తప్పదు. గుండె, రక్తనాళాలూ సక్రమంగా పని చేయ టానికి అవి అవసరం. ఈ వ్యాయామాలు సహజంగానే కష్టంతో కూడుకున్నవి గనుక అందుకు వారిని మానసికంగా సంసిద్ధుల్ని చేయటంతోపాటు వారి దినచర్యలో అవసరమైన మార్పులు చేయాల్సి వస్తుంది. వారికి అందాల్సిన ప్యాకేజ్డ్ ఆహారం వివిధ రకాల రుచులతో సిద్ధంగానే ఉన్నా నచ్చింది తినడానికి లేదు. నిర్ణీత కొలతలో వాటిని తీసుకోవాల్సి ఉంటుంది. ఇన్నిటిని తట్టుకుంటూ, నిర్దిష్టమైన సమయాల్లో వ్యాయామాలు చేస్తూ పరిశోధనలు సాగించటం, అందులో వెల్లడైన అంశా లపై పరస్పరం చర్చించుకుని నిర్ధారణలకు రావటం అంతరిక్ష యాత్రికులకు తప్పనిసరి. ఇంతవరకూ మూడు దఫాలు అంతరిక్ష యాత్రకు వెళ్లిన సునీత మొత్తం 62 గంటల 6ు నిమి షాలు స్పేస్ వాక్ చేశారంటే... ఆ రకంగా ఆమె మహిళా అంతరిక్ష యాత్రికుల్లో అగ్రస్థానాన్నీ, మొత్తం వ్యోమగాముల్లో నాలుగో స్థానాన్నీ పొందారంటే... అది సునీత దృఢసంకల్పానికి అద్దం పడుతుంది. ఈ అంతరిక్ష యానంలో భూమికి 408 కిలోమీటర్ల ఎత్తులో 900 గంటలపాటు ఆమె వివిధ రకాలైన 150 పరిశోధనల్లో నిమగ్నమయ్యారు. ఈ తొమ్మిది నెలల్లో ఆమె పరిశోధనలు సాగించిన ఐఎస్ఎస్... భూకక్ష్యలో 4,576 సార్లు తిరగ్గా ఆ నిడివి 19 కోట్ల 40 లక్షల కిలోమీటర్లు! అబ్బురపరిచే విషయమిది. అవకాశం లభిస్తే స్త్రీలు అందరినీ మించుతారనడానికి సునీత ప్రతీక. ఈ అంతరిక్ష యాత్రలైనా, అంతరిక్ష నౌకల అన్వేషణలైనా... వాటి అంతిమ సారాంశం ఏక గ్రహజీవిగా ఉన్న మనిషిని బహు గ్రహజీవిగా మార్చటం. అంతరిక్షంలో సాగించే పరిశోధనలు భవి ష్యత్తులో మనుషులందరూ సునాయాసంగా గ్రహాంతర యానాలు చేయటానికి, అక్కడి పరిస్థితు లకు తట్టుకోవటానికీ తోడ్పడతాయి. ఈ యాత్రలు ముమ్ముందు మనుషుల్ని పోలిన గ్రహాంతర జీవులతో మనల్ని అనుసంధానించవచ్చు. 1906లో హెచ్‌జీ వెల్స్ రచించిన 'వార్ ఆఫ్ ది వర్ల్డ్స్' నవల ఊహించినట్టు ఆ గ్రహాంతర జీవులు మనపైకి దండయాత్రకొచ్చే ప్రమాదమూ లేకపోలేదు. విశ్వం గురించిన మన జ్ఞానం పరిధి రోజురోజుకూ విస్తరిస్తోంది. కోట్లాది కాంతి సంవత్సరాల దూరంలో సైతం లెక్కలేనన్ని పాలపుంతలున్నాయని, భూమిని పోలిన గ్రహాల ఆచూకీ తెలిసిందని శాస్త్రవేత్తలు చెబుతుంటే ఎంతో విస్మయం కలుగుతుంది. రెక్కలు కట్టుకుని పైపైకి వెళ్లేకొద్దీ మన భూమి సూది మొన మోపినంత పరిమాణంలో కనిపిస్తుంది. అక్కడి నుంచి చూస్తే మనం కృత్రిమంగా ఏర్పర్చుకున్న సరిహద్దులు, ఆర్థిక సామాజిక తారతమ్యాలు కనబడవు. విషాదమేమంటే... ఎదిగినకొద్దీ విశాలం కావాల్సిన చూపు కాస్తా మూఢ విశ్వాసాల్లో, మూర?త్వపు మలుపుల్లో సంకు చితమవుతోంది. నలుగురు వ్యోమగాములు సగర్వంగా భూమ్మీదకు తిరుగు పయనమైన రోజే 400 మంది అమాయక పాలస్తీనా పౌరులు ఇజ్రాయెల్ బాంబుదాడుల్లో కన్నుమూశారంటే అది మనుషుల్లోని రాక్షసత్వాన్ని చాటుతుంది. ఇలాంటి విషాదాలకు తావులేని కాలం ఆగమిస్తే తప్ప ఈ విజయాలు మనకు పరిపూర్ణమైన సంతోషాన్ని కలగజేయలేవు.

# కొండెక్కిన శాంతిదీపం!




చుట్టూ శిథిలాలు... అంతటా మృతదేహాలు... ధ్వంసం కాగా మిగిలిన ఆసుపత్రుల నేల మీద నెత్తుటిమడుగుల్లో మనుషులు... వాళ్లను కాపాడాలని కన్నీళ్లతో ప్రయాసపడుతున్న డాక్టర్లు... ఆపత్కాలంలో అందుబాటులో లేని అత్యవసర ఔషధాలు... చుట్టూ శిథిలాలు... అంతటా మృతదేహాలు... ధ్వంసం కాగా మిగిలిన ఆసుపత్రుల నేల మీద నెత్తుటిమడుగుల్లో మనుషులు... వాళ్లను కాపాడాలని కన్నీళ్లతో ప్రయాసపడుతున్న డాక్టర్లు... ఆపత్కాలంలో అందుబాటులో లేని అత్యవసర ఔషధాలు... కనీస వైద్యవసతులకూ దిక్కులేని దయనీయ పరిస్థితులు- ప్రస్తుతం గాజాలో కనిపిస్తున్న ఈ హృదయవిదారక దృశ్యాలు అక్కడి మానవతా సంక్షోభాన్ని కళ్లకుకడుతున్నాయి. ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పశ్చిమాసియాను స్థిమితపరచగలదన్న ఆశలన్నీ అడియాసలయ్యాయి. మొన్న మంగళవారం గాజాలోని ఎనభై ప్రదేశాలపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో నాలుగొందలకు పైగా ప్రాణదీపాలు కొండెక్కిపోయాయి. ఆహార పదార్థాలు, తాగునీరు, నిత్యావసరాలు, మందులు, విద్యుత్ సరఫరాలను ఇజ్రాయెల్ స్తంభింపజేయడంతో ఇరవై లక్షల మంది గాజావాసులు ఇప్పటికే నరకం చవిచూస్తున్నారు. అలాంటి అసహాయ వాతావరణంలో శరణార్థి శిబిరాలు, పాఠశాలలు వంటివాటిపై విరుచుకుపడిన టెల్అవీవ్ తన రాక్షసత్వాన్ని మరోసారి ప్రదర్శించింది. గాజాను పూర్తిగా తుడిచిపెట్టాలన్న వికృత కోరికతో ఇజ్రాయెల్ పరమ కిరాతకంగా కొనసాగిస్తున్న జాతి హననమిది! తనపై దాడికి దిగిన హమాస్‌ను నామరూపాల్లేకుండా చేస్తానంటూ యుద్ధ క్షేత్రంలోకి అడుగుపెట్టిన ఇజ్రాయెల్- పదిహేడు నెలలుగా గాజాలో నెత్తుటేళ్లు పారిస్తోంది. జనవరిలో అమలులోకి వచ్చిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని టెల్అవీవ్ కనీసం 350 సార్లు ఉల్లంఘించింది. సైనిక చొరబాట్లు, తుపాకీ కాల్పులు, నిఘా పెంపు, గాజావాసులకు అందాల్సిన సాయానికి మోకాలడ్డటం వంటి వాటికి నిరంతరం పాల్పడుతూ వచ్చింది. ఇప్పుడు ఏకంగా వైమానిక దాడులకు దిగిన టెల్అవీవ్- అమానవీయ యుద్ధాన్ని తిరిగి ప్రారంభించింది. బందీలను విడిచిపెట్టడానికి హమాస్ ఒప్పుకోకపోవడంతోనే సమరభేరి మోగించాల్సి వచ్చిందని ఆ దేశ ప్రధాని నెతన్యాహూ నమ్మబలుకుతున్నారు. ఇజ్రాయెల్ సైన్యం గాజాను ఖాళీ చేయాలన్న కాల్పుల విరమణ ఒప్పందం గురించి నోరెత్తని ఆయన- శాంతి చర్చలను ఉద్దేశపూర్వకంగానే కాలదన్నారు. వినాశకర యుద్ధాలకు వ్యతిరేకిననే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నెతన్యాహూను ఇప్పుడు పల్లెత్తు మాటనడం లేదు. తమకు చెప్పాకే ఇజ్రాయెల్ గాజాపై దాడి చేసిందన్న వైట్‌హౌస్ వర్గాల ప్రకటన- హింసోన్మాద టెల్అవీవ్‌కు వెన్నుదన్నుగా ఉంటోంది ఎవరో స్పష్టంగా వెల్లడిస్తోంది! ఖతార్, ఈజిప్ట్ దేశాల కృషితో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మొదటి దశలో భాగంగా 25 మంది బందీలు, మరో ఎనిమిది మంది మృతదేహాలను ఇజ్రాయెల్‌కు హమాస్ అప్పగించింది. అందుకు ప్రతిగా తన చెరలో మగ్గిపోతున్న దాదాపు రెండు వేల మంది పాలస్తీనియన్లను టెల్అవీవ్ విడిచిపెట్టింది. ఒప్పందం రెండో దశలో హమాస్ మిగిలిన బందీలందరినీ వదిలేయడం, ఇజ్రాయెల్ సేనలు గాజాను వీడటం ప్రధానమైనవి. వాటిపై చర్చలు కొలిక్కిరాకమునుపే నెతన్యాహూ మళ్లీ యుద్ధరక్కసికి ఎందుకు ఆవాహన పలికారు? అంటే- పాలస్తీనియన్లతో శాంతిని ఎంతమాత్రం కోరుకోని జాత్యహంకారుల మద్దతుతో తన సంకీర్ణ సర్కారును నిలబెట్టుకోవడం, అలా ఈ నెలాఖరులోగా బడ్జెట్‌ను ఆమోదింపజేసుకుని దీర్ఘకాలం తానే అధికారం చలాయించడం ఆయన అసలు లక్ష్యాలు. జాతీయ భద్రత పేరిట తన అవినీతిపై సాగుతున్న కోర్టు విచారణ నుంచి తప్పించుకోవడమూ నెతన్యాహూ కుతంత్రంలో భాగమనే కథనాలూ ఇజ్రాయెల్ నుంచి వెలువడుతున్నాయి. స్వప్రయోజనాల కోసం స్వార్థ రాజకీయ నాయకుడు ఆడుతున్న మృత్యుక్రీడ- మానవ నాగరికతకే మాయనిమచ్చ అవుతుండటమే తీవ్ర విషాదకరం!

# పిచ్చుక గూడు... పెట్టారా?



మీరు నగరంలో నివసిస్తున్నారా? మీ ఇంటికి బాల్కనీలు ఉన్నాయా? అక్కడ పూల మొక్కలవీ పెంచుతున్నారా? అయితే వాటిలో అప్పుడప్పుడు నాలుగు ధాన్యపు గింజలు చల్లండి. అవి మొక్కలుగా పెరిగి కంకులు వేస్తే... బుజ్జి పిచ్చుకలు ఎగురుకుంటూ వచ్చి మీ పెరట్లో సందడి చేస్తాయి. మీరు నగరంలో నివసిస్తున్నారా? మీ ఇంటికి బాల్కనీలు ఉన్నాయా? అక్కడ పూల మొక్కలవీ పెంచుతున్నారా? అయితే వాటిలో అప్పుడప్పుడు నాలుగు ధాన్యపు గింజలు చల్లండి. అవి మొక్కలుగా పెరిగి కంకులు వేస్తే... బుజ్జి పిచ్చుకలు ఎగురుకుంటూ వచ్చి మీ పెరట్లో సందడి చేస్తాయి. మీ ఉదయాలను ఆహ్లాదభరితం చేస్తాయి. మొక్కలు పెంచడం సాధ్యం కాదనుకుంటే రెడీమేడ్ బర్డ్ ఫీడర్లు బోలెడు దొరుకుతున్నాయి. అనువుగా ఉన్నవి తెచ్చి ప్రహరీ గోడకు అమర్చండి. పనిలో పనిగా ఎక్కడో ఓ పక్కన కొంచెం చోటు చూసి ఒక చిన్న పక్షి గూడు పెట్టండి. లేదా అవే వచ్చి గూడు కట్టుకునే వాతావరణం కల్పించండి. అవును... ఆ వాతావరణం లేకే పిచ్చుకలు మనకి దూరమవుతున్నాయి. అవి ఉండటానికి సురక్షితమైన చోటు దొరక్క, తినడానికి తిండి దొరక్క, పెద్ద పక్షుల ధాటికి తట్టుకోలేక పిచ్చుకల సంఖ్య నానాటికి తగ్గిపోతోంది. వీటన్నిటికీ తోడు మొబైల్ టవర్ల రేడియేషన్ వాటికి ప్రమాదఘంటికలు మోగిస్తోంది. ఇవాళ మార్చి 20. అంటే ప్రపంచ పిచ్చుకల దినోత్సవం. అంతరించిపోతున్న పిచ్చుకలను కాపాడేందుకూ, ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం తేవడానికీ ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మీకు పల్లెటూళ్లో పెరిగిన నేపథ్యం ఉంటే ఒక దృశ్యం గుర్తుండే ఉంటుంది. అమ్మో, అమ్మమ్మో మధ్యాహ్నం పూట గుమ్మం పక్కగా కూర్చుని చేటలో బియ్యం పోసుకుని మట్టిబెడ్డల్నీ వడ్లగింజల్నీ ఏరి పారేస్తూ ఉంటే... ఆమె చుట్టూ కిచకిచమని చిన్నగా శబ్దం చేస్తూ ఆ వడ్లగింజల్ని ఏరుకుని తింటూ ఉండేవి పిచ్చుకలు. ఇంటి చూరులోనో, గొడ్లచావడి పై కప్పులోనో అవి గూళ్లు పెట్టుకునేవి. అప్పుడే రెక్కలొచ్చి ఎగరడం నేర్చుకుంటున్న పిల్లలు కిందపడితే అమ్మ వాటిని భద్రంగా తీసి గూట్లో పెట్టడం చూసే ఉంటారు. అవి అలా మనతో సహజీవనం చేసేవి కాబట్టే పిచ్చుకలను 'హౌస్ స్పారోస్' అంటారు. ఇప్పుడు నగరాల్లోనే కాదు, పట్టణాల్లోనూ పల్లెల్లోనూ అందరికీ పక్కా ఇళ్లు వచ్చాయి. దాంతో పిచ్చుకలు ఇళ్లు లేనివయ్యాయి. పొలాల్లో రసాయన పురుగుమందుల వాడకం పిచ్చుకల ఆరోగ్యానికీ హానికరంగా మారింది. అంత చిన్నపిచ్చుకలతో మనకేంటీ అవసరం అన్న సందేహం రావచ్చు కొందరికి. వాటి అవసరం చాలా ఉంది. క్రిమికీటకాలను తింటూ సహజ క్రిమిసంహారకాలుగా పనిచేస్తాయవి. ఆహారం కోసం అన్వేషణలో మొక్కల మధ్య తిరుగుతూ పరోక్షంగా పరాగసంపర్కానికి తోడ్పడతాయి. జీవవైవిధ్యానికి, పర్యావరణానికి మేలుచేస్తాయి. రోగాల వ్యాప్తిని అరికడతాయి. పిచ్చుకలే లేకపోతే మన పర్యావరణ వ్యవస్థ పూర్తిగా తలకిందులవుతుంది. ఒకప్పుడు చైనా వాటిని లేకుండా చేసి పెద్ద గుణపాఠం నేర్చుకుంది. చేజేతులా కరవును కొనితెచ్చుకుని కొన్ని కోట్లమంది ప్రాణాలు పోయేందుకు కారణమైంది. మరోసారి అలాంటి పరిస్థితి ఏ దేశంలోనూ తలెత్తకూడదనే... ఈ పిచ్చుకల దినోత్సవం!

## పూర్వవిద్యార్థులచే . మజ్జిగ పాకెట్లు పంపిణీ



గోరంట్ల **మర్చి 20 ప్రజాదరణ న్యూస్ :** కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989 -90 సంవత్సరంలో చదివిన బ్యాచ్ పూర్వవిద్యార్థులు కదిరి బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులతో పాటు స్థానిక ప్రజలకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు ప్రతి ఏటా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు 1989 -90 బ్యాచ్ చలివేంద్రం మజ్జిగ పాకెట్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది ఈ కార్యక్రమంలో చింతకాయల వెంకటేష్ ముద్దుల వెంకట రాముడు ఆనంద్ వాటర్ బాలాజీ కరెంట్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పంట సాగుపై మహిళలకు అవగాహన



వేముల **మర్చి 20 ప్రజాదరణ న్యూస్ :**వేముల మండలం.. దుగ్గన్న గారి పల్లె గ్రామసమాఖ్య ప్రత్యేక సమావేశం కు ముఖ్య అతిధిగా హాజరైన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ పంటల సాగులో ప్రకృతి వ్యవసాయం విధానం లో మహిళా రైతులకు పంటల సాగు లో వాడే పలు రకాల విత్తన శుద్ధి, సీడ్ బాల్స్ తయారీ చేయు విధానము సీడ్ బాల్స్ విధానం లో విత్తనాలు మొలక ఎత్తడం శాతం పెంచవచ్చని పలు పంటల విత్తనాలు చీమలు, పక్షులు, జంతువులు తిన కుండా రక్షిత విధానం గా మెక్కలు మొలక ఎత్తే శాతం పెరుగుదలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. మహిళా రైతులు అవగహన పెంపొందించు కోవాలని బీజమృతం, బూడిద, నల్లటి మట్టి, స్వచ్ఛమైన నీరు వాడి సీడ్ బాల్స్ తయారు చేయవచ్చు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుంది..ఈ కార్యక్రమం లో గ్రామ సమాఖ్య అధ్యక్షులు, గ్రామసమాఖ్య అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయం ఐ సీ ఆర్ పీ, మహిళా రైతులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు అవగాహన.



పుట్టపర్తి :రక్త హీనత, వడదెబ్బ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది నిర్వహించారు. పుట్టపర్తి మండలపరిధిలోని బత్తలపల్లి ప్రాథమిక పాఠశాల లో రక్త హీనత, వడదెబ్బ పై అవగాహన కల్పించారు. పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు రక్త హీనత రాకుండా ఐరన్ మాత్రలు వేశారు. పిల్లలు రక్త హీనత వలన శరీరంలో హీమోగ్లోబిన్ తక్కువగా తయారవడం వల్ల ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గడంతో రక్తహీనత (ఎనీమియా) సమస్య వస్తుందనీ. ఇది ఎర్ర రక్త కణాలకు రంగును ఇవ్వడమే కాక ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను శరీరంలోని అన్ని అవయవాలకు తీసుకువెళ్తుందని తెలిపారు. రక్త హీనత లక్షణాలు తరుచుగా తలనొప్పి రావడం, కళ్లు తిరగడం, నిద్ర పట్టకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవటం, ఛాతీలో నొప్పి, వేగంగా గుండె కొట్టుకోవడం, ఊపిరి తీసుకోవడం కష్టమవడం, అలసట మరియు చిన్న చిన్న పనులకే నీరసపడడం, చేసే పనుల పట్ల ఆసక్తి, ఏకాగ్రత లేకపోవడం, నాలుక నొప్పి మరియు చర్మం పాలిపోయినట్లు కనిపించడం, పాదాలలో నీరు చేరడం వంటి లక్షణాలు ఉండునని తెలియపరిచారు .పరిసరాలను శుభ్రముగా ఉంచుకొనవలెనని జాగ్రత్తలు పాటించి ఆరోగ్య వంతమైన జీవనము సాగించాలని వడదెబ్బ పై అవగాహన కల్పించుచూ వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని,కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరి తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు,కలుషిత ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని,నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టికాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు.ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి పతి, ఆరోగ్య కార్యకర్త రాధ, ఎం ఎల్ హెచ్ పి సత్యమ్మ ఆశా కార్యకర్తలు శ్రీదేవి,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## గృహ హింస చట్టంపై మహిళలకు అవగాహన.



పుట్టపర్తి :మహిళలకు గృహహింస చట్టం పైన అవగాహన కార్యక్రమాన్ని, టింబక్ట కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం కొత్త చెరువు మండల పరిధిలోని యర్రపల్లి గ్రామంలో మహాశక్తి సమైక్యా ఆద్వర్యంలో ఆదిశక్తి సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలైన అశ్వర్ధమ్మ కొత్తచెరువు మండల సీఈవో జ్ఞానేశ్వరి ఆద్వర్యంలో యర్రపల్లి గ్రామంలో మహిళలకు ఉచిత న్యాయ సలహా కేంద్రంగా ఆదిశక్తి సొసైటీ సిబ్బంది నాటిక రూపంలో మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న అఘాత్యాలు, చట్టాల పైన వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి "సీఈవో, రమీజాబీ" మహాశక్తి అసోసియేట్ "రవళి" ఆదిశక్తి సొసైటి కవిత పాలకవర్గం కమిటీ సభ్యులు సొసైటీ సిబ్బంది, గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కుల వివక్ష చూపేవారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ

కేసులు పెట్టేందుకు ఆదేశాలిచ్చాం. రాష్ట్ర స్థాయిలో నోడల్ ఆఫీసర్‌ని నియమించాం. ప్రతినెలా 30న ప్రతిగ్రామంలో పౌరహక్కుల ఉత్సవాలు జరిపాం." దళిత చాంపియన్ టీడీపీయే.. "ఎస్సీ వర్గీకరణపై 2024 నవంబరు 15న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ వేశాం. ఈ ఏడాది మార్చి 10న కమిషన్ సమగ్ర నివేదిక ఇచ్చింది. 59 ఉపకులాలను మూడు కేటగిరీలుగా విభజించి రిజర్వేషన్లను కేటాయించారు. దాని ప్రకారం.. 8శాతం పోస్టులు మాలలు, ఉప కులాలుబీ ఆరు శాతం మాదిగలు, ఉపకులాలుబీ 1 శాతం రెల్లి సామాజిక వర్గానికి వస్తాయి. మూడూ కలిపితే 15 శాతం అవుతుంది. మొదటిసారిగా దళితుణ్ని లోక్‌సభ స్పీకర్‌ని చేసిన ఘనత మాది. దళిత మహిళ ప్రతిభాభారతిని అసెంబ్లీ స్పీకర్‌ని చేశాను. దళిత ఐఏఎస్ కాకి మాధవరావును సీఎస్‌గా నియమించాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్‌కు భారతరత్న ప్రదానం జరిగింది. వాజపేయి హయాంలో అంబేద్కర్ ఫొటో పార్లమెంట్‌లో పెట్టారు. నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కేఆర్ నారాయణన్‌ను

# పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి , : జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక



ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపైఅవగాహనపెంపొందించాలన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ, పిఎంఈజీపి పథకం కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలాల వారిగా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుపెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు ,పొల్యూషన్ బోర్డుకు 3 దరఖాస్తులు పెండింగ్‌లోఉన్నాయనిఆదేశించారు. 56 దరఖాస్తులు ఒక వారంలోపు క్లియర్ చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఖర్చు సబ్సిడీని సంవత్సరానికి రెండుసార్లు క్లెయిమ్ చేయాలి. మొదటి ఆరు నెలల అనగా ఏప్రిల్- సెప్టెంబర్ మరియు రెండవది అక్టోబర్- మార్చి నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని,

## వెలుగు సిబ్బందిపై కక్షసాధింపులు ...ఉన్నపళంగా తొలగింపు

గోరంట్ల :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగులు. సిబ్బందిపై తమ ప్రభుత్వంలో ఎలాంటి కక్షసాధింపులు ఉండవు. అంటూ పదే పదే ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు చెప్పే మాటలు ఇవే అయితే ఇందుకు విరుద్ధంగా గోరంట్ల వెలుగు కార్యాలయంలో జరుగుతుంది ఇక్కడ పనిచేస్తున్న. ఒకరిద్దరూ సిబ్బందితో పాటు పలువురు యనిమేటర్లపై కొందరు చోట మోటా నాయకులు కక్ష కట్టి రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధి పేరు చెప్పుకుంటు ఆ ప్రజాప్రతినిధి యనిమేటరర్లను తొలగించాలని అధికారికంగా లెటర్ ద్వారా ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది దీంతో యథేచ్ఛగా యనిమేటర్లు పై కక్షసాధింపుల పునుకుని ఒక్కసారిగా మండల వ్యాప్తంగా పనిచేస్తున్న 30 మంది యనిమేటర్లను ఓ రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధి సిఫార్సు లేఖ ఇచ్చిందని చెప్పుకుంటు యనిమేటర్లు వైపు నుండి ఎలాంటి తప్పులేకున్న ఎలాంటి లోపాలు వారు చేయకుండానే తమ పనులు తాము చేసుకుంటున్న 30 మంది యనిమేటర్లను ఎలాంటి ముందస్తు







సమాచారం ఇవ్వకుండా తొలగించారు . మరోపక్క యనిమేటర్లుకు గత 6 నెలలుగా పేడింగ్ లో ఉన్న జీతాలు రాకుండానే ఉన్నపళంగా పనిచేస్తున్న యనిమేటర్లును తొలగించి వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసి వెలుగులో 30 మంది యనిమేటర్ల కుటుంబాల్లో చీకటిని నింపారు ఉన్నపళంగా తొలగించిన యనిమేటర్లు రోడ్డున పడ్డారు ఈ యనిమేటర్లును ఉన్నపళంగా తొలగింపులో ప్రధాన భూమిక వెలుగులో పనిచేస్తున్న ఒకరిద్దరూ సిసి లు కీలకపాత్ర పోషించినట్లు యనిమేటర్లులు ఆరోపిస్తున్నారు దీంతో స్థానిక వెలుగు కార్యాలయంలో నిత్యమూ వివాదాలకు నిలయంగా మారి పోలీస్ కేసులు పెట్టుకునే వరకు వెళ్ళింది ఇదిలా ఉంటే స్థానిక వెలుగు కార్యాలయంలో గత 20 ఏళ్ళ నుండి వెలుగులో అకౌంటెండ్ గా పనిచేస్తున్న కృష్ణవేణి అనే మహిళ చిరుద్యోగిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నపళంగా తొలగించేందు రంగం సిద్ధం చేసి గురువారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి కృష్ణ వేణిని తిలగించాలని సమైక్య సభ్యులు ఆమోదం లేకుండానే సమైక్యలో తీర్మానం చేసినట్లు తెలిసింది ఇదే విషయాన్ని తెలుసుకున్న అకౌంటెండ్ కృష్ణ వేణి సమావేశం జరుగుతున్న భవనంలోకి వచ్చి నన్ను సమైక్య సభ్యులు విఓ లీడర్లు ఆమోదం లేకుండా ఎలా తొలగిస్తారు అంటూ కృష్ణవేణి సమావేశంలో సంబంధించిన వెలుగు సిబ్బందిని సమాఖ్య మహిళలను నిలదీశారు నేను ఎలాంటి తప్పు చేయకపోయిన నన్ను ఎందుకు తొలగిస్తున్నారు అంటూ కృష్ణవేణి ప్రశ్నించారు అసలు మండల సమైక్య సమావేశానికి నిజమైన విఓ లీడర్లు వచ్చారా అంటూ కృష్ణ వేణి నిలదీశారు నేను చేసిన తప్పు ఏమిటో చూపించి నన్ను తొలగించండి అంటూ కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు అదేవిధంగా కృష్ణ వేణికి మద్దతుగా పలువురు విఓ లీడర్లు మహిళ సంఘం సభ్యులు మాట్లాడుతూ కృష్ణ వేణి గత 20 ఏళ్లుగా వెలుగులో పనిచేస్తోందని ఆమెపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అలాంటప్పుడు ఏకపక్షంగా కృష్ణ వేణిని ఎలా తొలగిస్తారు అంటూ పలువురు మహిళలు సమావేశంలో వేదిక పైన ఉన్న మహిళలను నిలదీశారు దీంతో మండల సమైక్య సమావేశం ఏర్పాటు చేసిన మహిళ నాయకురాలు కల్పించుని ఈ సమావేశానికి కోరం లేదని అందుకే ఈ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు మరోసారి సమావేశం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు ఇదిలా ఉండగా వెలుగు కార్యాలయంలో మండల సమైక్య సమావేశం జరుగుతున్న సమయంలో గుల్జార్ అనే మహిళ యనిమేటర్ వచ్చి నన్ను ఉన్నపళంగా ఎందుకు తొలగించారు అంటూ అక్కడే ఉన్న ఏపీఎం నాగమణిని నిలదీశారు నాపేరు ఆన్లైన్లో లేకుండా చేశారు అంటూ గుల్జార్ అనే మహిళ యనిమేటర్ కన్నీరుమున్నీరుగా విలపించారు గ్రామ సంఘం తీర్మానం మేరకు గుల్జర్ ను తొలగించమని ఏపీఎం సమాధానం ఇచ్చారు దీంతో గుల్జార్ అనే మహిళ యనిమేటర్ వాగ్వాదానికి దిగారు నన్ను తొలగించాలని గ్రామ సంఘం ఇచ్చిన తీర్మాణం కాపీలు చూపించాలని గుల్జర్ పట్టుపట్టారు దీంతో విలేకరుల సమక్షంలో ఏపీఎం గుల్జర్ తమకు వద్దు అంటూ గ్రామ సంఘం సభ్యులు ఇచ్చిన తీర్మాణం కాపీలు చూపించారు దీంతో గుల్జర్ కల్పించుకొని గ్రామ సంఘం సభ్యులు నన్ను యనిమేటర్ గా కొనసాగించాలని ఇచ్చిన తీర్మాణం కాపీలు ఏపీఎం చూపించి నన్ను తొలగించాలని ఇచ్చినట్లు తప్పుడు కథనాలు అల్లుతుందని గుల్జర్ ఆరోపించారు అదేవిధంగా మరో యనిమేటర్ రాజేశ్వరి మాట్లాడుతూ తనకు యనిమేటర్ గా కొనసాగాలని ఎంపీ ఎమ్మెల్యే ఇద్దరు సిఫార్సు చేసిన వారి సిఫార్సు తుంగలో తొక్కి తనపై ఇద్దరు సిసిలు కక్ష కట్టి నేను వారి మాటలు వినలేదనే ఉదేశ్యంతో వారు నాపై కక్ష కట్టి నన్ను యనిమేటర్ గా తొలగించి నాకు పలు ఇబ్బందులు పెట్టినట్లు ఆమె ఆరోపించారు ఈ కార్యాలయంలో యనిమేటర్లు పని చేయాలంటే మొదట సిసిలకు నచ్చలని వారి అడుగులకు మోడుగులు ఒత్తే వారికి మాత్రమే పెద్దపీట వేస్తున్నట్లు యనిమేటర్లు ఆరోపిస్తున్నారు ఇక్కడ జరుగుతున్న వ్యవహారంపై జిల్లా

# వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం

ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం

30 ఏళ్ల కలను నిజం చేశాం.. నా చేతుల మీదుగా చేయడం పూర్వజన్మ సుకృతం

పేదరికం లేని సమాజమే నా లక్ష్యం.. మోదీ, పవన్‌తో కలిసి ఈ దిశగా ముందుకు

కుల వివక్షపై టీడీపీ యుద్ధం చేసింది.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

అమరావతి, : ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో గురువారం జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తున్నామని తెలిపారు. 1995లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో మొదలై, ఇప్పటివరకు సాగిన వర్గీకరణ అంశం... తన హయాంలోనే సాకారం కావడం సంతృప్తినిచ్చిందన్నారు. 2011 జనాభాలెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించామని, 2026 జనగణన తర్వాత జిల్లా యూనిట్‌గా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని వివరించారు. "మాదిగల సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. వారు డిమాండ్లు సమంజసమని భావించి 1996 సెప్టెంబరు 10న జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశాను. కమిషన్ రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి 1997 మే 28న నివేదిక ఇచ్చింది. సమాజంలో అసమానతలు తొలగి, పేదరికంలేని సమాజం లక్ష్యంగా 1997 జూన్ 6న ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరిస్తూ ఉత్తర్వులు ఇచ్చాను. 1999 నవంబర్ 30న రాష్ట్రపతి ఆమోదంతో వర్గీకరణ పాలసీ అమల్లోకి తెచ్చాం. దీనివల్ల మాదిగలు, ఉపకులాలకు 22 వేలకు పైగా ఉద్యోగాలు లభించాయి. అయితే వర్గీకరణ అంశంపై అధికారం ఒక్క పార్లమెంట్‌కే ఉందని 2004 నవంబర్ 5న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఉషామెహ్రా కమిషన్ వర్గీకరణ అమలైన 2000-2004 మధ్య మంచి ఫలితాలొచ్చాయని స్పష్టం చేసింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గత ఏడాది ఆగస్టులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది." అంటూ చరిత్రను సభలో వివరించారు. ఇంకా ఏమన్నారంటే. వివక్షను కళ్లారా చూశాను.. "తొలిసారి సీఎంగా పనిచేసిన కాలంలో ఎస్సీల పట్ల జరుగుతున్న వివక్షను కళ్లారా చూ శాను. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం. కుల వివక్ష ఉండకూడదనే ఉద్దేశంతో 25 మెమోలు,

## 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అవలంబించండి. ఎమ్మెల్యే

పుట్టపర్తి : 2003 లో నోటిఫికేషన్ ద్వారా 2024 లో ఉద్యోగా లుపొందిన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ వర్తింపు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ అమరావతి లో గురువారం జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా జీరో అవర్ ప్రశ్నోత్తరాల సమయంలో



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. 2003 నోటిఫికేషన్ ద్వారా అర్హత పొంది 2004 లో ప్రభుత్వ నియామకం పొందిన డీఎస్సి ఉపాధ్యాయుల తోపాటు పోలీస్ కానిస్టేబుల్స్ ,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్ 2 ద్వారా పొందిన మొత్తం 11వేల మంది ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపు చేయాలని కోరారు. అప్పట్లో ప్రభుత్వాలు మారడం వల్ల వీరికి అన్యాయం జరిగిందని గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందన్నారు. మన కూటమి ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం చేస్తే ఎల్లకాలం మన ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023 లో కొత్త పెన్షన్ స్కీం తెచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అప్పటి వైసీపీ ప్రభుత్వం దాన్ని అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2003 నోటిఫికేషన్ ద్వారా ఐఏఎస్ నియమకాలు పొందిన వారికి ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ , కర్ణాటక ,ఉత్తర ప్రదేశ్, ఝార?ండ్ గోవా లాంటి రాష్ట్రాల్లో 2023 లో నేషనల్ పెన్షన్ స్కీంను అమలు చేశారని, ఆంధ్ర ప్రదేశ్ లో 2003 నోటిఫికేషన్ ద్వారా 2004లో ప్రభుత్వ నియామకాలు పొందిన 11 వేల ఉద్యోగులందరికీ పాత పెన్షన్ స్కీము వర్తింపజేయాలని ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

# జీడి పంటకు మద్దతు ధర ప్రకటించాలి



సాలూరు మన్యం జిల్లా.. జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి జీడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. గిరిజన ప్రాంతంలో మౌలిక సదుపాయాలు ఆసుపత్రులు, ఇంజనీరింగ్, పీజీ కళాశాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 29వ తేదీన పార్వతీపురం ఐటీడీఏ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సాలూరు పట్టణంలో సిఐటియు కార్యాలయంలో గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. అని ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సీదరపు అప్పారావు మాట్లాడుతూ గిరిజనులు ఇతర పేద రైతులు పండిస్తున్న జీడి పంటకు కనీసం మద్దతు లేకపోవడం వలన దళారులకు తక్కువ ధరకు రైతులు అమ్ముకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీడీ పంటకు కనీసం కేజీకి 200/- రూపాయలు మద్దతు ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో రోడ్లు మంచినీళ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సాగునీళ్లు అందించడానికి మినీ రిజర్వాయర్లు డ్యాములు నిర్మాణం చేయాలని కోరారు. ఇంజనీరింగ్ మరియు %గా+% కాలేజీలు ఏర్పాటు చేసి విద్యను అందించాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట 100 పడకల ఆసుపత్రులను మంజూరు చేయాలని కోరారు. పై సమస్యలన్నీటిపైన ఈనెల 29వ తేదీన ఐటీడీఏ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి గెమ్మెల జానకిరావు, జిల్లా కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాసరావు, సోముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు.

# మెట్ట గుడ్డి గ్రామ గిరిజనులకు త్రాగునీటికష్టాలు



మన్యం జిల్లా.. పాచిపెంట మండలం కేసలిపంచాయతీ మెట్ట గుడ్డి గ్రామ గిరిజనులకు త్రాగునీటి కష్టాలు తొలగించాలని, అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మెటగుడ్డి గ్రామంలో ఒక కిలోమీటర్లు పైగా ఊబి గుడ్డి గ్రామం వరకు వెళ్లి అక్కడ నుండి నీరు తెచ్చుకునే పరిస్థితి అని తెలిపారు. వెంటనే ఈ సమస్య పరిష్కారం చేసి గ్రామంలో చేతిపంపు బోరు అయినా వేసి వేసవి తాకిడి నుండి మా గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాము. మా కుటుంబాలకు పెద్ద గడ్డ జలాశయం నుంచి వచ్చి నీరు ఏమాత్రం సరిపోకపోవడం నాలుగు రోజులు వస్తే వారం రోజులు రాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన ఈ నీటి కష్టాలు తొలగించాలంటే గ్రామంలో బోరు వేసి ఆదుకోవాలని గ్రామస్తులు వి నవీన్ మరియు మహిళలు కోరారు. సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ అధికారులు త్రాగునీటి సమస్యకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యంగా గిరిజన గ్రామాలు మరియు గిరిశిఖర గిరిజన గ్రామాలు కూడా పర్యటించి త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రజా పరిషత్ అధికారి బి వి జె పాత్రు మరియు జిల్లా కలెక్టర్ గారిని ఈ యొక్క సమస్య వెంటనే పరిష్కారం అయ్యే విధంగా అధికారుల ఆదేశించాలని కోరుతున్నాము.

# విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వ సభ్య సమావేశం.




అనకాపల్లి,: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (1104 ) సర్వసభ్య సమావేశంలో మంగళవారం రాత్రి వివేకానంద చారిబుల్ ట్రస్ట్ హాల్లో జరిగింది. సభ్యులందరూ ఏకగ్రీవంగా అనకాపల్లి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులుగా పడాల సోమన్న దొర, సెక్రటరీగా అనకాపల్లి నూకరాజులను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. డిస్కమ్(ఐదు జిల్లాల యూనియన్ సెక్రెటరీ) వి ఎస్ ఆర్ కే గణపతి, రీజినల్ సెక్రెటరీ ఎస్ . చిరంజీవులు పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి డివిజన్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులను కూడా వారి పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ.(1104) యూనియన్ అభివృద్ధికి అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన



తెలియజేశారు. గతంలో కంటే నేడు టెక్నాలజీ అభివృద్ధి చెందిందని, మనం పని చేస్తున్న సంస్థ పై, టెక్నాలజీ లో అందరూ అవగాహన ఉంటేనే, మన సమస్యలు పోరాడి సాధించుకో వచ్చునని ఆయన తెలియజేశారు. మన యూనియన్ ద్వారా ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించామని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం జిల్లాలు విభజన చేయడం వల్ల మనకు నష్టం వాటిల్లిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వాటిని త్వరగా భర్తీచేయాలని ఆయన తెలియజేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో (1104) యూనియన్ ముందు ఉందని పేర్కొన్నారు . యూనియన్ న్యాయపోరాటాలు చేసి నష్ట పోయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం వచ్చేలా చేసింది అంటే అది 1104 యూనియన్ కృషి అని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర యూనియన్ నాయకులకు అనకాపల్లి బ్రాంచ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్.గా పేరపు వెంకట రాంబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఒ . శ్రీనివాసరావు, సి.హెచ్. వి.సత్యనారాయణ ఆఫీస్ సెక్రటరీగా సిహెచ్ వి. వి కుమార్, కోశాధికారి గా వెంపల శంకర రావు, వైస్ ప్రెసిడెంట్ గా కరణం ఈశ్వరరావు,ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమము లో రీజనల్ ఉపాధ్యక్షులు చవితిని నర్సింగ రావు , రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ పి . కుంచు బాబు, యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు

# అంతరిక్ష ప్రయాణాన్ని విజయవంతంగా ముగించి భూమికి సురక్షితంగా చేరుకున్న సునీతా విలియమ్స్ కు అనకాపల్లి ఎం.పీ అభినందనలు.



అనకాపల్లి, : అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శం ఇద్దరు వ్యోమగాములు భూమిని సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకం స్త్రీ యొక్క సంకల్పశక్తి,అంకితభావన్నీ చూసి ప్రపంచమే గర్విస్తుంది అని కొనియాడిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ తొమ్మిది నెలల తర్వాత సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరుకున్న భారత్ సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ లకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ శుభాభినందనలు తెలియజేశారు.ఇద్దరు వ్యోమగాములు భూమిని చేరుకోవడం సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకమని ముఖ్యంగా భారత్ మూలాలు ఉన్న సునీత విలియమ్స్ సాధించిన ఈ విజయం మన దేశానికి అంతటికి గర్వకారణం అని పేర్కొన్నారు.అంతరిక్ష రహస్యాల పరిశోధకులకు ఈ యాత్ర విజయం స్ఫూర్తినిస్తుంది అన్నారు.అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శం అని మూడోసారి అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన స్త్రీ యొక్క సంకల్పశక్తి,అంకితభావన్నీ చూసి ప్రపంచమే గర్విస్తుంది అని కొనియాడారు.భవిష్యత్తులో మానవ సహిత అంతరిక్ష యానానికి ఈ యాత్ర విజయం ఎంతో దోహదపడుతుంది అని తెలిపారు.ఇద్దరు వ్యోమగాములు మరింత ఉన్నతమైన స్థాయి కు చేరుకోవాలి అని ఆకాంక్షించారు.

# లక్ష్మీదేవిపేట ఫ్లయి ఓవర్ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడో చెప్పండి

ాబోయ20 సంవత్సరాలగా
ఊరిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులు
కోట్లది రూపాయల ప్రజాధనం
దుర్వినియోగం..
.ప్రభుత్వాలు మారుతున్న పాలకులు
మారుతున్న సమస్యల పల్లెగా
ఉన్న అనకాపల్లి సమస్యలు తీరవా..
..స్థానిక ప్రజాప్రతినిధులు
స్థానిక సంస్థలపై దృష్టి సారించాలి...
.. నిరసన తెలియజేస్తున్న ప్రజాసంఘాల
ఐక్యవేదిక నేతలు...



అనకాపల్లి, : అనకాపల్లి జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు,జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొట్టా చిన్నియాదవ్, కోశాధికారి బొడ్డు సోమరాజు, సహాయ కార్యదర్శి ఆడారి బుచ్చిరాం ,ఫోరం ఫర్ సోషల్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు,అనకాపల్లి జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు చెవ్వేటి అప్పారావు,గంపల చినరాజు ,స్కూటర్ మెకానిక్ సంఘం నాయకులు అమలకంటి శంకర్ ,సామాజిక సేవకులు మాన్యం బాబ్జిదొర, గణేష్ బాబా తదితరులు అనకాపల్లి పట్టణంలో లక్ష్మీదేవి పేట వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పరిశీలించడం జరిగింది ,ఈ సందర్భంగా ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం 25 కోట్ల ఎస్టిమేషన్తో ప్రారంభమైన బ్రిడ్జి నిర్మాణం పనులు అర్ధాంతంగా ఆగిపోవడం ,మరలా ప్రభుత్వం మారడం 32 కోట్ల రూపాయల ఎస్టిమేషన్తో మరల పనులు ప్రారంభం అవడం మరలా అర్ధాంతంగా పనులు ఆగిపోవడం జరుగుతూనే ఉంది ఇప్పుడు పనులు ప్రారంభిస్తే సుమారు 50 కోట్లు రూపాయలకు ఇష్టమేషన్ అవ్వ వచ్చునని, ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఈ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించకపోవడం వలన అధిక పెట్టుబడులు పెరిగి ప్రజాధనం దుర్వినియోగం అవుతూనే వస్తుందని ,ఈ కూటమి ప్రభుత్వంలోనైనా లక్ష్మీదేవి పేట బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని బ్రిడ్జి నిర్మాణ పనుల మధ్యాంతంగా ఆగిపోవడం వలన రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంతేకాకుండా హెవీ వెహికల్స్ హెవీ స్పీడ్ గా పట్టణంలోంచి వెళ్లడం వలన అనేక ప్రమాదాలకు దారితీసుకున్నాయని ఇప్పటికైనా పాలకులు అధికారులు మేల్కొని బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ..

# అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్,

జిల్లా అధికారులతో కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జ్ వద్ద మహిళా శరీర భాగాలు లభ్యమైన ప్రదేశాన్ని వీక్షించారు.

అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జి క్రింద గుర్తుతెలియని మహిళా శరీర భాగాలు లభ్యమయ్యాయి. ఈ ఘోరమైన ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి కేసును నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.





అనకాపల్లి : కశింకోట, (బయ్యవరం) మార్చి18: ప్రాథమిక విచారణలో భాగంగా, గుర్తుతెలియని మహిళను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆమె శరీరా భాగాలయిన, నడుము క్రింద భాగం (రెండు కాళ్లు) మరియు ఒక చెయ్యి వేరు చేసి, దుప్పట్లో చుట్టి పడేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారు శరీర బాగాలు లభ్యమైన ప్రదేశాన్ని సందర్శించి , ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జిల్లా అధికారులతో సమీక్షించి, సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక 8 దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్క జిల్లాలకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలు, స్థానికుల సమాచారాన్ని విశ్లేషించి, నిందితులను గుర్తించే చర్యలు చేపట్టామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం, ఈ ఘటనకు సంబంధించి ఏదైనా ఆధారాలు తెలిసినవారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని మరియు ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు సెల్ నెంబర్ 94407 96088 లేదా డయల్ 100/112 అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ దారుణమైన సంఘటనపై జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నిందితులు గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

**ముఖ్య గమనిక:**

దయచేసి మీ పరిసరాల్లో ఈ కేసుకు సంబంధించి ఏవిధమైన సమాచారం గాని, అదృశ్యమైన మహిళ యొక్క వివరాలు గాని తెలిసిన వారు తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం తెలియచేయాలని అన్నారు. మహిళ మృత దేహం వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటాయన్నారు. శరీర భాగాలపై ఉన్న గుర్తులు:

1. కుడి తొడపై 1.5 అంగుళాల నల్ల మచ్చ 2. వెండి తొడుగులు 3. తెలుపు ఛాయ కలిగిన మహిళ 4. కుడి చేతి మణికట్టుపై టాటూ
5. 4 బంగారు రంగు గాజులు

అనంతరం ఇంచార్జ్ ఎస్పీ ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీ ని సందర్శించి మహిళ శరీర భాగాలను పరిశీలించి, వైద్యులతో సమీక్ష జరిపారు. జిల్లా ఇన్చార్జి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ తో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, విజయ్ కుమార్, అశోక్ కుమార్, వెంకట నారాయణ, కోటేశ్వరరావు, పైడుపునాయుడు, అప్పలరాజు మరియు అప్పలనాయుడు తదితర అధికారులు వెంట ఉన్నారు.

# నిబంధనలు పాటించని క్వారీ వాహనాలు సీజ్,

## జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్,



అనకాపల్లి : నిబంధనలు పాటించని రాయిని రవాణాచేసే క్వారీ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులు, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ లతో రోడ్డు ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్వారీ లారీలు మూలంగా దారుణమైన ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, అధిక లోడుతో వెళ్లి రైల్వే అండర్ బ్రిడ్జి డీకొనడం మూలంగా రైల్లు రాకపోకలకు అంతరాయం కలిగిందని, ఇకముందు ఇటువంటివి జరిగితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్ర హెచ్చరిక చేసారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు కారణమవుతున్న క్వారీ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. నిబంధనలు ప్రకారం నడుచుకొనపోతే జిల్లాలో క్వారీ వాహనాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్లు ప్రజల సౌకర్యార్ధం వేయడం జరిగిందని, భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా తిరిగి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భారీ వాహనాలు నిబంధనలు మేరకు మాత్రమే సరుకులు తీసుకువెళ్లాలని, అధిక లోడు, మితిమీరిన వేగం అనుమతించబడవని తెలిపారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని, వారు కూడా నిబంధనలు పాటించేలా నియంత్రించాలన్నారు. వాహనాలు అరవై కిలోమీటర్లకు మించి వేగంతో వెళ్లకూడదని, క్వారీలు ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే పనిచేయాలన్నారు. పట్టణం లోనికి, ఇతర మార్గాలలోనికి ప్రవేశించకుండా వారికి నిర్దేశించిన మార్గంలో మాత్రమే రవాణా చేయాలని తెలిపారు. రాంబిల్లి నావల్ బేస్, జాతీయ రహదారుల అధికారులు వారికి అవసరమైన మెటీరియల్ తీసుకొని అధికలోడుతో వచ్చే వాహనాలను నియంత్రించాలని, వారు కూడా వాహనాల రవాణాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని మైనింగుపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని గనులశాఖ అధికారులను, అక్రమ మైనింగు సమాచారం అందించని క్షేత్ర స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అధికలోడు, అధికవేగం, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనాలను పై చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ, రవాణాశాఖ అధికారులకు తెలిపారు. తీసుకున్న చర్యలపై వారం రోజులలో నివేదిక సమర్పించాలన్నారు. క్వారీల నుండి భారీ వాహనాల రవాణాకు ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గం పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, డిఎస్పి వి.మోహనరావు, జిల్లా రవాణా అధికారి మనోహర్, పంచాయతీ రాజ్ ఇఇ, కె.వి. నాయుడు, మైన్స్ అండ్



జియోలజీ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, రెవె న్యూ, విజిలెన్స్, పోలీసు, రవాణాశాఖ సిబ్బంది, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 22న అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

## సీజీఆర్ఎఫ్ ఛైర్పర్సన్ బి.సత్యనారాయణ రాక



అనకాపల్లి, : అనకాపల్లి : నిరుద్యోగుల శిక్షణా కేంద్రం, ఉపాధి కల్పనకు దిక్సూచి 83 ఏళ్ల ఘన చరిత్ర కల్గిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం 83వ వార్షికోత్సవం సందర్భంగా కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల వినియోగదారుల మండలి సహకారంతో ఈ నెల 22న శనివారం ఉదయం 10 గంటల కు శ్రీ గౌరీ గ్రంథాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)-ప్రయోజనాలు' అంశంపై సదస్సు జరగనుంది. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏపీఈపీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ ఛైర్పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి బి. సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ హాజరవుతారని సదస్సు సమన్వయకర్త శరగడం శ్రీనివాసరావు (డాన్) ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ బిల్లింగ్లో లోపాలు, విద్యుత్ తీగలు (కేబుల్స్) మరమ్మత్తులు, ట్రాన్స్ఫార్మర్లో మరమ్మత్తులు లేదా కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో మరమ్మత్తు చేయబడిన లేదా కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చుట, మీటర్లు కాలిపోవుట, విద్యుత్ ఓల్టేజీ హెచ్చుతగ్గులు, మీటర్ల లోపాలు, విద్యుత్ సర్వీసులు జారీలో జాప్యం, అదనపు లోడు మంజూరు, యజమాని పేరు, కేటగిరి, ఇతర మార్పిడి అంశాలు, విద్యుత్ వినియోగదారుల బిల్లుల్లో లోపాలు సరిచేయుట, బిల్లుల చెల్లింపు తర్వాత, విద్యుత్ సరిచేయుట, సరఫరా పునరుద్దరణ, ఇతర విద్యుత్ వినియోగదారుల సమస్యలను సీజీఆర్ఎఫ్ న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సమస్యలున్న విద్యుత్ వినియోగదారులు నిర్ణీత దరఖాస్తులో లిఖితపూర్వకంగా సదస్సులో ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు శ్రీ గౌరీ గ్రంథాలయంలో లభిస్తాయని, వివరాలకు 9247166511, 7396037888 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని శరగడం శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# మహిళల ముందడుగుతోనే దేశాభివృద్ధి

## విశాఖ నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ



విశాఖపట్నం : మార్చి 19 మహిళల ముందడుగుతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశాఖ నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు.ముందడుగు9 న్యూస్ ఆధ్వర్యంలో బుధవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఉమెన్స్ డే సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన పలువురు మహిళలను అతిధుల చేతుల మీదుగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకుని మహిళలు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకుంటే వారు తమ హక్కులనే కాకుండా సాటి మహిళల హక్కులను రక్షించడానికి తోడ్పడవచ్చని తెలిపారు.సమాజంలో నేడు మహిళలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఏ సమస్యొచ్చినా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గతంలో ఇంటికే పరితమైన మహిళలు నేడు ఎదురులేని నారీ శక్తిగా మారారని కొనియాడారు. మహిళలు ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు తోడ్పాటు అందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారి సోదరి రమ,దయ హాస్పిటల్ ఫౌండర్ పద్మజ,జనసేన నాయకులు ఇనకోటి కొండలరావు, తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్, కార్యక్రమ నిర్వాహకులు ముందడుగు9 న్యూస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముద్దాయి అరెష్టు ..

## - ఆరేళ్లకు దొరికిన నిందితుడు..



చోడవరం, :గంజాయి కేసులో ఆరేళ్ల నుండి పోలీసులు కళ్లు కప్పి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిని మంగళవారం చోడవరం ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం 2019 లో అప్పటి ఎస్సై రామకృష్ణ క్రైమ్ నెంబర్ 173/2019 లో ఎక్యూజ్డ్ ముద్దాయి అని తెలిపారు. పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న ముద్దాయిని ఎట్టికాలకు వల పన్ని పట్టుకున్నట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ప్రవేశలకు ధరఖాస్థులు,

అనకాపల్లి,(: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను రాష్ట్ర పథక సంచాలకులు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అమరావతి వారు ప్రకటన విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష జిల్లా ప్రోజెక్టు అధికారి ఆర్. జయప్రకాష్ తెలిపారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అనకాపల్లి జిల్లాలో గల 20 ( టైప్-3) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) 6,11 తరగతులలో ప్రవేశాలతో పాటు 7,8 మరియు 9 తరగతులలో ఖాళీలను కూడా భర్తీ చేయుటకు గాను ఈ నెల తేదీ 22 నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నారని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 20 విద్యాలయంలో 1600 సీట్లు కు ప్రవేశాలకు కల్పించామన్నారు. కావున అనాధలు బడి బయట ఉన్న బాలికలు, డ్రాపౌట్స్, దారిద్ర రేఖకు దిగువ ఉన్న బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీలు, వలస కార్మికులు, తల్లిదండ్రులలో ఒకరే ఉన్నవారు అర్హులని అటువంటి వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని తెలిపారు. వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో రూపాయలు 1.20 లక్షలు పట్టణ ప్రాంతాలలో 1.40 లక్షలు ఉన్నవారు మాత్రమే అర్హులని తెలియజేసారు. మరియు అర్హులైన బాలికలు కేజీబీవీ లలో దరఖాస్తులు చేసుకునేందుకుగాను బాలికతో పాటు తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికేట్, ఒక పాస్పోర్ట్ ఫోటో తో పాటు ఫోన్ నెంబరు ఉంటే దరఖాస్తు చేసుకొనవచ్చు లేదా దగ్గరలో ఉన్న కేజీబీవీకి వెళ్లి దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేయవలేనని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి తెలిపారు. అర్హులైన బాలికలు ఈనెల 22 తేది నుండి ఏప్రిల్ 11 తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసినదిగాను, ఇందు విషయమై ఎటువంటి సందేహములకైనను సమగ్ర శిక్ష అనకాపల్లి వారి కార్యాలయంలో ఫోన్ నెంబరు 7729882022 ను సంప్రదించవలసిందిగా కోరారు.

# చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలి,

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్,



అనకాపల్లి, : జిల్లాలోని చిత్తడి నేలలను పరిరక్షించుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 'చిత్తడి భూముల పరిరక్షణ, నిర్వాహణ' అనే అంశంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన సెంటర్ (ఎస్ఏసీ) నివేదిక ప్రకారం జిల్లాలో 951 చోట్ల చిత్తడి నేలలున్నాయన్నారు. వాటిలో సహజంగా ఏర్పడిన జలాశయలు ఎన్ని ఉన్నాయి మరియు మండలాల వారీగా చిత్తడి నేలల డేటా ను సేకరికంచి నివేదిక ను ఇవ్వాలని డి ఎఫ్ ఓ ను ఆదేశించారు, చిత్తడి నేలలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆయాశాఖల అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం మండలస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కమిటీ సభ్యులు గా తహసీల్దార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, ఈ ఓ పి ఆర్డి ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు ఈ సమావేశంలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్ డి ఓ లు షేక్ అయిషా, వి.రమణ, జిల్లా అటవీశాఖ



అధికారి ఎం సామ్యూల్, జిల్లా ఉప అటవీ శాఖ అధికారి ఎ సునీల్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు ఎస్ రాజా గోపాల్, అనకాపల్లి ట్రాఫిక్ డీఎస్పీ వి మోహన్ రావు, జిల్లా మత్సశాఖ అధికారి ప్రసాద్, అనకాపల్లి, యలమంచలి, నర్సీపట్నం మున్సిపాల్ కమీషనర్లు, ఫారెస్ట్ రేంజర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా "జెర్రిపోతుల జగదీష్"

ఎలక్షన్ నిర్వహణ అధికారి, సీనియర్

న్యాయవాది ఉప్పలపాటి రమేష్

ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహణ



గజపతినగరం: : బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా న్యాయవాది జెర్రిపోతుల జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . బుధవారం ఎలక్షన్ నిర్వహణ అధికారి, సీనియర్ న్యాయవాది ఉప్పలపాటి రమేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించగా, న్యాయవాది జెర్రిపోతుల జగదీశ్ ఒకరే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. నాయవాదులు అందరి సహకారం తో తిరిగి రెండవ సారి ఈ పదవి దక్కడం ఎంతో ఆనందంగా ఉందని జగదీష్ ఈ సందర్భంగా అన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన అన్నారు.

# సీతం కళాశాలలో ముగిసిన ఎంప్లాయబిలిటీ మరియు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణా కార్యక్రమం






విజయనగరం : సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంప్లాయబిలిటీ మరియుసాఫ్ట్ స్కిల్స్ మీద వారం రోజుల పాటు చివరి సంవత్సరం విద్యార్థినిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నాంది ఫౌండేషన్ మరియు మహీంద్రా ప్రైడ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిక్షకులు గ శ్రీ కే గౌతమ్ శంకర్ మరియు శ్రీ వై హరి కుమార్ వ్యవహించారు. వీరు విద్యార్థులకు అనేక విషయాలను బోదించారు. ఇందులో ముఖ్యంగా నీడ్ అనాలసిస్, సెల్ఫ్ అవేర్నెస్, ప్రీ అసెస్మెంట్, గోల్ సెట్టింగ్, టైం మానేజ్మెంట్, గ్రీటింగ్స్, బాడీ లాంగ్వేజ్, రెస్యూమ్ ప్రేపరషన్, గ్రూప్ డిస్కషన్, వర్క్ప్లేస్ ఎత్తిక్స్, పార్టిసిపేషన్ ఇన్ మీటింగ్స్ మరియు క్రిటికల్ థింకింగ్ విషయాలమీద అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ శిక్షణా కార్యక్రమం వల్ల తాము ఎంతో నేర్చుకున్నామని తెలియజేసారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి సి హెచ్ వెంకటలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థినిలు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణలో నిర్వహించారు..

# వైసీపీ అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం చిందులా?

- చంద్రబాబు, పవన్ లది

పది నెలల అట్టర్ ఫ్లాప్ పాలన

- అభివృద్ధికి బాటలు వేసిన వైఎస్ఆర్ పేరు తొలగిస్తారా?

- తమ కార్పొరేటర్లు డబ్బుల ఎర కి చిక్కరు

- స్క్రాప్ పోయినప్పటికీ ఉన్నవారంతా వైసిపి బ్లడ్..

- మీడియాతో " వాసుపల్లి" ఫైర్



విశాఖపట్నం : వైసిపి చేసిన మహోత్తరమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ తనవిగా చూపిస్తూ కూటమి ప్రభుత్వం చిందులు వేయడం సిగ్గు చేటు అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. అశీలమెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం దక్షిణ వైసిపి వార్డు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం ఐదు నెలల పదవుల వ్యామోహంతో తమ కార్పొరేటర్లకు డబ్బుల ఎరవేసి లాక్కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అధికార వ్యామోహాలతో వైసిపి వీడిన మిగిలిన వారంతా ఉన్నది వైసిపి వారసుల మాత్రమేనన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలో కూర్చున్న కూటమి ప్రభుత్వం 10 నెలల పాలన పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. కుటిల రాజకీయాల చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ అసమర్థుడిగా మిగిలిపోయారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎంతో ప్రజలకు సేవలు అందించారన్నారు. ఆయన అధికారంలో ఉండి ఉంటే 75 వేల కోట్లు పేద ప్రజల ఖాతాల్లోకి చేరేవన్నారు. కానీ ప్రజల గుండెచప్పుడు జగనన్న కన్నా ఎక్కువ సంక్షేమనందిస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మొహం చాటేస్తున్నారని ప్రశ్నించారు. వారి చేతకాని తనం వల్ల ఆనాడు జగన్మోహన్ రెడ్డి నిర్మించిన 17 మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. దక్షిణ నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో జరిగిన అభివృద్ధికి వైసిపి బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. కానీ దానిని దెబ్బతీయాలన్న ఆలోచనతో జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా అంకెల గ్యారడి చూపించి అసెంబ్లీని ఏకపక్షంగా నడిపిస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖలో కూటమి నాయకుల దాదాగిరితో వైయస్సార్ పేరును రాత్రికి రాత్రి తొలగించడం దుర్మార్గమన్నారు. మధురవాడ నేడు అభివృద్ధిలో ఉందంటే అక్కడ ఉన్న క్రికెట్ స్టేడియం కు అంతర్జాతీయ హోదా ఇచ్చిన ఘనత వైయస్సార్ అన్నారు. అలాగే ఆరిలోవ ప్రాంతం హెల్త్ సిటీగా మారిందంటే వైయస్సార్ హయాంలోనే జరిగిందన్నారు. వైసిపి నేతలపై అరాచకాలు, అక్రమ అరెస్టులు ఎన్ని చేయించిన జగన్ అండగా ఉండగా తామె ఎవరో భయపడే ప్రసక్తి లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే అధికారంలోకి 175 సీట్లకు 175 సీట్లు వైసిపి కైవసం చేసుకుని మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతారని వాసుపల్లి గణేష్ కుమార్ ఘంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకిరామ్, వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,జిల్లా సెకరెటరీ పద్మనాభ అమ్మాజీ, 37 వ వార్డ్ కార్పొరేటర్ చెన్నై జానకిరామ్, జిల్లా అధ్యక్షులు వద్దది దిలీప్, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,30 వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాల రావు 30 వ వార్డ్ ఇంచార్జి దశమంతుల చిన్ని, 31 వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ %=×% అధ్యక్షులు దొడ్డి బాపు ఆనంద్, 32 వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 33వ వార్డ్ అధ్యక్షులు ముత్తబాటుల రమేష్, 34 వార్డ్ ఎర్రినమ్మ గుడి చైర్మన్ లంద రమణ, 35 వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనక రెడ్డి,39వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగాయమ్మ, సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయుడు, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకిల్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అరుగుల రాజు,సాగర్, బొడ్డు దానరాజ్, రఫి, వేణు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాచిపెంట మండలంలో ఐటీడీఏ పీవో ఆశతోష్ శ్రీ వాస్తపర్యటన

మన్యం జిల్లా.. పాచిపెంట మండలంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్, ఐటిడిఏ పీవో ఆశతోష్ శ్రీ వాస్త పర్యటన పాచిపెంట మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నీ రి సర్వే పై వివరాలు అడిగారు. అలాగే పూడి రీ సర్వే పూర్తయిందనీ తాసిల్దార్ రవి తెలిపారు. నిన్నటి నుంచి పాచిపెంట, సరాయివలస రెవెన్యూ గ్రామాలు రీ సర్వే ప్రారంభించామని తెలిపారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మోసూరు గ్రామంలో డి పట్టాలు యంక్రోజ్మెంట్ అయ్యాయని, వాటిపై ఎంక్వయిరీ చేస్తున్నామని త్వరలో జిల్లా కలెక్టర్ గారికి రిపోర్ట్ సబ్ మిట్ చేస్తామని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రభుత్వ ప్రభుత్వ స్థలాలను గుర్తించమని తాసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా పాచిపెంట గిరిజనబాలుల ఆశ్రమం పాఠశాల సందర్శించారు. అలాగే పాచిపెంట పీహెచ్సీ సందర్శించారు.


# గంజాయి కేసులో ముద్దాయి అరెష్టు ..

## - ఆరేళ్లకు దొరికిన నిందితుడు..



- చోడవరం, : గంజాయి కేసులో ఆరేళ్ల నుండి పోలీసులు కళ్లు కప్పి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిని మంగళవారం చోడవరం ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం 2019 లో అప్పటి ఎస్సై రామకృష్ణ క్రైమ్ నెంబర్ 173/2019 లో ఎక్యూజ్డ్ ముద్దాయి అని తెలిపారు. పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న ముద్దాయిని ఎట్టికాలకు వల పన్ని పట్టుకున్నట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు.


# వడ్డాది వెంకన్న బంగారం కానుక లపై స్పష్టత...

- పత్రికా కథనాలకు స్పందించిన దేవాదాయశాఖ అధికారులు



చోడవరం /బుచ్చయ్యపేట, మండలంలోని : వడ్డాది వెంకటేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన వెండి, బంగారు ఆభరణాల కానుకలను ఆలయ చైర్మన్, గ్రామ పెద్దలు, మీడియా సమక్షంలో దేవాదాయశాఖ అధికారులు బుధవారం లెక్కించారు. పలు దినపత్రికల్లో వడ్డాది వెంకన్న హుండీ లెక్కింపులో మాయ అనే శీర్షికలు పై అధికారులు స్పందించారు. ఈవో టిఎన్ఎస్ శర్మ, ధర్మకర్త దొండా కన్నబాబు, గ్రామ పెద్దలు సమక్షంలో హుండీలలో భక్తులు వేసిన ముడుపులను తెరిచారు. ఈ ఏడాది ఉత్సవాలలో 13.5 గ్రాముల బంగారం, 17.5 గ్రాముల పాల వెండి కానుకలుగా వచ్చినట్లు ఈవో తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి భక్తులు సమర్పించిన పాత ముడుపులను కూడా లెక్కించాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేయగా 0.8 గ్రాములు బంగారం మాత్రమే ఉన్నట్లు తెలిపారు. పిఎస్ఎస్ మాజీ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు, ఎస్. చిన్న వెంకయ్యదొర, దొండా నానాజీ, జనసేన నేత వీర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఒంటిపూట బడులు: సిడిపివో అనంతలక్ష్మి

పాచిపెంట మన్యం జిల్లా.. నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు పిల్లలకు ప్రీ స్కూల్ నిర్వహించాలని మరియు మధ్యాహ్నం భోజనం కచ్చితంగా ఇవ్వాలని మెమో జారీ చేశామని తెలిపారు. వేసవి ఎండల తీవ్రత కారణంగా పిల్లలు భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సిడిపిఓ అనంతలక్ష్మి తెలిపారు. తేదీ 18/3/2025నుంచి 31 /5/ 2025 తేదీ వరకు ఒంటి పూట స్కూలు నిర్వహిస్తామని తెలిపారు.

# జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను గారిని ఫోన్లో పరామర్శించిన వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు....



విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త అయిన శ్రీ మజ్జి శ్రీనివాసరావు గారి ద్వితీయ కుమారుడు మజ్జి ప్రణీత్ బాబు స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు స్వయంగా చిన్న శ్రీను గారికి ఫోన్ చేసి పరామర్శించి,జరిగిన విషయం అడిగి తెలుసుకుని,ఇలాంటి పరిస్థితుల్లోనే మనోధర్యంగా ఉండాలని సూచించి ధైర్యం చెప్పి అతనీ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

# బాల్య వివాహాలు, బాలకార్మికులు తగ్గాలి

డ్రాప్ అవుట్, కర్మాగారాల్లో పని చేస్తున్న బాలికలను గుర్తించాలి

సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్





విజయనగరం :మిషన్ వాత్సల్య కార్యక్రమం క్రింద బాలల సంక్షేమం, పరిరక్షణ కోసం గ్రామ స్థాయిలో సర్పంచ్ ఆధ్వర్యం లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒక సారి సమావేశం నిర్వహించాలని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. బుధవారం జిల్లా స్థాయి బాలల పరిరక్షణ కమిటీ జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి కమిటీ లో మహిళా పోలీస్ కన్వీనర్ గా ఉంటారని, పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, ఎన్.జి.ఓ లు, ఆరోగ్య వర్కర్స్ తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రామ స్థాయి సమావేశాల్లో అనాధ పిల్లల్ని, స్కూల్ డ్రాప్ ఔట్స్ ను, గుర్తించాలన్నారు. బాల్య వివాహాలు, ట్రాఫికింగ్, డ్రగ్స్, దోపిడీ తదితర అంశాల పై చర్చించాలని అన్నారు. బాలల హక్కుల సంరక్షణ పై అవగాహనా సదస్సులు నిర్వహించాలని, నైపుణ్య శిక్షణలు, కెరీర్ కౌన్సిలింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించి పునరావాసం కల్పించాలని తెలిపారు. గ్రామ స్థాయి లో నిర్వహించిన కమిటీలో చర్చించిన అంశాలను జిల్లా స్థాయి కమిటీ కి పంపించాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయం తో ఓని చేయవలసిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి లో పరిష్కారం లభించని వాటికీ జిల్లా స్థాయి లో చర్చించి తగు పరిష్కారం చూపించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయి లో ప్రతి నెల కమిటీ సమావేశం జరుగుతుందని, అదే విధంగా మండల స్థాయి, మున్సిపల్ స్థాయి సమావేశాలలో కూడా బాలల హక్కుల పై చర్చ జరగాలని అన్నారు. గ్రామ స్థాయిలో, టీనేజీ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాలపై చర్చ జరగాలని, బాల్య వివాహాలు చేయాలనే ఆలోచనే తల్లి దండ్రులకు రాకుండా చేయాలనీ , బాల్య వివాహాల చట్టం పై అవగాహన కలిగించి చట్టం లో ఉన్న శిక్షల పై కూడా తెలిసేలా చర్చించాలని తెలిపారు. డ్రాప్ ఔట్ అయిన బాలికలను గుర్తించి డ్రాప్ ఔట్ కు గలా కారణాలను విశ్లేషించాలని డి.ఈ.ఓ కు తెలిపారు. అలాగే కర్మాగారాల్లో , హొటల్స్ లో పని చేసే బాలికలను గుర్తించాలని లేబర్ కమీషనర్ కు సూచించారు. ఈ సమావేశం లో ఐ.సి.డి.ఎస్. ఇంచార్జ్ పి.డి ప్రసన్న , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జీవన రాణి , , మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.సి.పి.ఓ లక్ష్మి, డి.ఎస్.పి., తదితరులు పాల్గొన్నారు.

# గిరి బజార్ ద్వారా అమ్మకాల ప్రారంభం: ఏపీఎం సతీష్

సాలూరు మన్యం జిల్లా.. సాలూరు మండలంలో గిరి శిఖర గ్రామాల్లో ఐటీడీఏ పిఓ ఆదేశాల మేరకు వెలుగు సిబ్బంది స్థానిక కురుకుట్టి, దండిగాము తదితర గ్రామాల్లో గిరి బజార్ ద్వారా అమ్మకాలు ప్రారంభించామని వ్యాన్ ద్వారా నిత్యవసర సరుకులు తీసుకువెళ్లి అమ్మకాలు చేపడుతున్నామని ఏపిఎం సతీష్ తెలిపారు. ఏపీఎం మాట్లాడుతూ గిరి బజార్ ద్వారా నాణ్యమైన వస్తువులను ఎమ్మార్పీ ధరలకు అమ్ముతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఎంజి పాల్గొన్నారు తెలిపారు.

# పి.హెచ్.డి. విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు .

## పేద విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం... ప్రొ కాశీం



హైదరాబాద్, **మరో ఉదయం:**కామారెడ్డి జిల్లాకు చెందిన లోనే క్రాంతిరాజ్ అను పి.హెచ్.డి. విద్యార్థి ఇంటి ఆర్థికపరిస్థితుల వలన యూనివర్సిటీ ఫీజు బకాయిలతో పాటు అంతిమ పరీక్ష ఫీజు కూడా చెల్లించలేని స్థితిలో ఉండడం వలన, డాక్టరేట్ పట్టా పొంది, తన ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ఆర్థికసహాయం కోసం ఎదురుచూస్తున్న ఆ పరిశోధన విద్యార్థికి, ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రో. కాశిమ్ సర్ చేతుల మీదుగా తెలంగాణ ఎస్సి ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీ గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ జె.దేవేందర్ ప్రేమ్ చెక్కు రూపంలో .25,000/- ఆర్థిక సహాయంను అందించడం జరిగింది. ప్రిన్సిపాల్ ప్రో. కాశిమ్ సర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అత్యవసరమైన సమయంలో ఆర్థిక సహాయం చేస్తూ, ఆపన్నహస్తం అందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ యొక్క పే బ్యాక్ టు సొసైటీ సేవలను మెచ్చుకొంటూ, ప్రతి ఒక్కరు వీరిలాగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రో. రామేశ్వర్ రావ్, తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి. భీంరాజ్ మొదలగు హెల్పింగ్ హాండ్స్ సభ్యులతో పాటుగా ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగులు ప్రో. కే.అరుణ్, ప్రో. రామకృష్ణ శ్రీ కే.శంకర్ మాంగ్, శ్రీ కళ్యాణ్ తో పాటుగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి , : జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు.రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపైఅవగాహనపెంపొందించాలన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ, పిఎంఈజీపి పథకం కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలాల వారిగా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుపెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు , పొల్యూషన్ బోర్డుకు 3 దరఖాస్తులు పెండింగ్‌లోఉన్నాయనిఆదేశించారు. 56 దరఖాస్తులు ఒక వారంలోపు క్లియర్ చేయాలని ఆదేశించారు.విద్యుత్ ఖర్చు సబ్సిడీని సంవత్సరానికి రెండుసార్లు క్లెయిమ్ చేయాలి. మొదటి ఆరు నెలల అనగా ఏప్రిల్- సెప్టెంబర్ మరియు రెండవది అక్టోబర్- మార్చి నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, ఎల్ డి ఎం రమణ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవనం నుంచి హస్తకళాకారుడికి ఆహ్వానం.

### -చిప్పల చంద్రశేఖర్.



ధర్మవరం,: ధర్మవరం పట్టణానికి చెందిన చిప్పలచం ద్రశేఖర్కు రాష్ట్రపతి భవనం నుంచి ఆహ్వానం అందింది.చిప్పలమల్లికార్జున మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి ప్రోత్సాహం కల్పించుటకు అలాక్రిటీ ఎక్స్పో 2025 డ్యూరింగ్ ది పర్ ఫెస్టో భాగంగా చేతి కళాకారుల ప్రదర్శన కోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఎక్స్పో నిర్వహణకు ఆహ్వానం వచ్చిం దన్నారు.దేశ రాజధానిలో హస్తకళల ప్రత్యేతను తెలియజేయడానికి ఇదొక గొప్పఅవకాశమన్నారు.

## 2003 లో ప్రభుత్వ నియామకం పొందిన 11 వేల మంది ఉద్యోగస్తులందరికి పాత పెన్సన్ వర్తింపు చేయండి

### అసెంబ్లీ లో 2003 లో ఉద్యోగం పొందిన ఉద్యోగుల సమస్యలపై గట్టిగా ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి : 2003 లో నోటిఫికేషన్ ద్వారా 2024 లో ఉద్యోగ అవకాశాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్సన్ వర్తింపు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ అమరావతి లో 15 వ రోజు గురువారం జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా జీరో అవర్ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. 2003 నోటిఫికేషన్ ద్వారా అర్హత పొంది 2004 లో ప్రభుత్వ నియామకం పొందిన డీఎస్సి ఉపాధ్యాయుల తోపాటు పోలీస్ కానిస్టేబుల్స్ ,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్ 2 ద్వారా పొందిన మొత్తం 11వేల మంది ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపు చేయాలని కోరారు. అప్పట్లో ప్రభుత్వాలు మారడం వల్ల వీరికి తీవ్ర అన్యాయం జరిగిందని గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. మన కూటమి ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం చేస్తే ఎల్లకాలం మన ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023 లో న్యూ పెన్షన్ స్కీం తెచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అప్పటి వైసీపీ ప్రభుత్వం దాన్ని అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2003 నోటిఫికేషన్ ద్వారా ఐఏఎస్ నియమకాలు పొందిన వారికి ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ , కర్ణాటక ,ఉత్తర ప్రదేశ్, ఝూర?ండ్ గోవా లాంటి రాష్ట్రాల్లో 2023 లో నేషనల్ పెన్షన్ స్కీంను అమలు చేశారని ఆంధ్ర ప్రదేశ్ లో ఈ 2003 నోటిఫికేషన్ ద్వారా 2004లో ప్రభుత్వ నియామకాలు పొందిన 11 వేల ఉద్యోగులందరికీ పాత పెన్షన్ స్కీము వర్తింపజేయాలని ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

## వాల్మీకుల 6దశాబ్దాల పోరాటానికి న్యాయం చేయండి

### వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నది కొత్తగా వచ్చింది కాదు

### వాల్మీకుల చిరకాల డిమాండ్ ను అసెంబ్లీలో వినిపించిన పరిటాల సునీత

### ఈ సమస్యను గత వైసీపీ ప్రభుత్వం మరింత జఠిలం చేసిందన్న ఎమ్మెల్యే సునీత



అనంతపురం : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ గత 6దశాబ్దాలుగా చేస్తున్న పోరాటానికి న్యాయం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మొదటి నుంచి వాల్మీకులకు అన్ని విధాలుగా ప్రాధాన్యం కల్పించింది.. తెలుగు పార్టీనేనన్నారు. గతంలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉండేవారని.. కానీ అప్పట్లో కొన్ని పరిస్థితుల కారణంగా బీసీలుగా మార్చారన్నారు. పక్క రాష్ట్రంలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. వాల్మీకుల ఆవేదనను గుర్తించి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకుల్ని ఎస్టీ జాబితాలో చేర్చే అంశం పై ఇదే అసెంబ్లీ తీర్మానం చేశారన్నారు. అంతే కాకుండా ఆ తీర్మాణాన్ని కేంద్రానికి కూడా పంపామని.. కానీ ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాల్మీకులకు ద్రోహం చేసేలా వ్యవహరించిందన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చే విషయంపై ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసి.. సమస్యల్ని మరింత జఠిలం చేసిందన్నారు. పైగా బోయల్ని ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా చూసే విధంగా వ్యవహరించిందన్నారు. ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న నేపథ్యంలో కేంద్రానికి పంపిన అసెంబ్లీ తీర్మాణాన్ని పరిశీలించి.. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఇప్పుడున్న గిరిజనుల రిజర్వేషన్లకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా వాల్మీకుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు

# అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాలు

### అసెంబ్లీ ప్రశ్నోత్తర సమయంలో


### రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

### రూ.1210 కోట్లతో 28 ఎంజేపీ స్కూళ్లకు శాశ్వత భవనాలు ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం

### మిగిలిన స్కూళ్లకూ సొంత భవనాలు సమకూర్చుతాం

### వెనుకబడిన ప్రాంతాల్లోనూ

### ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటు : మంత్రి సవిత



అమరావతి : రాష్ట్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఇందులో భాగంగా 28 ఎంజేపీ స్కూళ్లకు రూ.1210 కోట్లతో ప్రతిపాదనలు పంపామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఎంజేపీ స్కూళ్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఏపీ అసెంబ్లీలో గురువారం ప్రశ్నోత్తర సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీ బిడ్డల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. 2014 రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రంలో 41 గురుకుల పాఠశాలల ఉండేవన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబునాయుడు 65 గురుకులాలను మంజూరు చేశారన్నారు. 2019 తరవాత ఏర్పడిన ప్రభుత్వం కేవలం 2 గురుకులాలను మాత్రమే మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 108 ఎంజేపీ స్కూళ్లలో 106 స్కూళ్లను టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

### ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాలు

రాష్ట్రంలో ఉన్న 108 ఎంజేపీ స్కూళ్లలో 55 ప్రభుత్వ భవనాల్లో, 53 ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని మంత్రి సవిత వెల్లడించారు. ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాలు సమకూర్చాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా 28 భవనాలకు రూ.1210 కోట్లతో సొంత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని, ఈ మేరకు ప్రతిపాదనలు కూడా పంపామని తెలిపారు. రాష్ట్రంలో మిగిలిన ఎంజేపీ స్కూళ్లకు కూడా అంచెలంచెలుగా సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే ఆయా జిల్లా కలెక్టర్లకు ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని లేఖలు రాశామని మంత్రి సవతి తెలిపారు.

### వెనుకబడిన ప్రాంతాల్లోనూ ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటు

పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గాల్లో ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో గురుకుల స్కూళ్ల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. కొండపల్లి ఎంజేపీ స్కూల్ కు ఆనుకుని పోలీసు శాఖకు చెందిన ఎకరా స్థలం ఉందన్నారు. బీసీ బిడ్డల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని, ఆ స్థలాన్ని ఎంజేపీ స్కూల్ మైదానం కోసం కేటాయించాలని హోం మంత్రి అనితను మంత్రి సవిత కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 'ఉల్లాస్' పథకంలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేస్తున్నామని మరో ప్రశ్నకు మంత్రి సవిత సమాధానం తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

### రోజువారీ విధుల్లో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు, సమస్యాత్మక గ్రామాల్లో నిఘా కొనసాగించండి



అనంతపురం : జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. డ్రోన్ టెక్నాలజీని విరివిగా వాడుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రోజువారీ పోలీసు విధుల్లో భాగంగా... ఎన్ఫోర్స్మెంట్ వర్క్, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ మేనేజ్మెంట్, బందోబస్తు, సమస్యాత్మక గ్రామాల్లో నిఘా కొనసాగించాలన్నారు. ఏదేని ఎన్ఫోర్స్మెంట్ చేసేటప్పుడు ఓపెన్ డ్రింకింగ్, గాంబ్లింగ్ లేదా అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినప్పుడు తప్పకుండా వీడియో తీయాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ : వాహనాల తనిఖీలలో డ్రోన్లతో నిఘా ఉంచాలి. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలు, ఓపెన్ డ్రింకింగ్ , తదితర ఎన్ఫోర్స్మెంట్ వర్క్ కోసం బాగా వినియోగించాలి. మైనర్లు వాహనాలు నడిపినా, వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోయినా, ఓవర్ లోడ్ తో వెళ్తున్నా ముందే పసిగట్టి పారదర్శకంగా చర్యలు తీసుకునే వీలుంది. అంతేకాకుండా...లారీలు, లగేజ్ వాహనాలు, భారీ వాహనాలలో ఏమి తరలిస్తున్నారో పసిగట్టాలి. వాహనాలపైకి ఎక్కి నిశితంగా తనిఖీలు చేయకుండానే కింద నుండే డ్రోన్లు పై చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి. రహదారిపై ఒక ప్రదేశంలో నిలబడి డ్రోన్లు ఎగురవేయడం వల్ల ఆ రహదారికి అటు వైపు ఇటు వైపు కిలోమీటర్ల పరిధిల్లో ఏ వాహనాలు వచ్చి వెళ్తున్నాయో రహదారిపై పరిశీలిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడి : పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట కోసం డ్రోన్లు ఎగురవేయాలి. ముఖ్యంగా శివారు ప్రదేశాలు, కాలనీలు, నిర్మానుష్య ప్రాంతాలలో నిఘా వేయాలి. ట్రాఫిక్ నిర్వహణ : జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో ఉదయం నుండి రాత్రి వరకు ట్రాఫిక్ సరళిని పర్యవేక్షించాలి. ఏ ఏ సమయాలలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుందో పసిగట్టి సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసికెళితే తగు బందోబస్తు ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికి మరియు ప్రమాద దర్యాప్తులలో సహాయం చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించాలి

### జనసమూహ నియంత్రణ/ బందోబస్తు

భారీగా జనం గుమిగూడే పెద్ద సమావేశాలు, ఆందోళనలు, రథోత్సవాలు, జాతరల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తుల కార్యకలాపాలను పర్యవేక్షించడం,అనుమానితులను ట్రాక్ చేయడానికి మరియు నేర స్థలాల నుండి ఆధారాలను సేకరించడానికి వినియోగించాలి

### సమస్యాత్మక గ్రామాలు, ప్రదేశాలలో నిఘా

ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాలలో ప్రతీ రోజు డ్రోన్లు ఎగురవేయాలి. ఆయా గ్రామాల్లోని పరిస్థితులను డ్రోన్ల నిఘా ద్వారా పసిగట్టాలి. విలేజ్ విజిట్స్, గ్రామసభల సందర్భంగా డ్రోన్లతో నిఘా వేయాలి. ఆయా గ్రామాల్లో డ్రోన్లు పై చేయడం వల్ల మిద్దెలపై చట్ట వ్యతిరేకంగా ఏవైనా నిల్వ చేసుకున్నా తెలిసిపోయి ముందస్తు చర్యలు చేపట్టే వీలుంది.

# టిడ్కో ఇళ్లకు మోక్షం ఎప్పుడో....?

### -2019 నుండి 2024 లో అధికారంలో ఉన్న వైసిపి కన్నెత్తి చూడని వైనం.

### -కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా ప్రతినిధులు, అధికారులు కన్నెత్తి చూడని వైనం.

### -శిథిలా వ్యవస్థకు చేరుకున్న టీడ్కో ఇల్లు.

### -టీడ్కో గృహాలను పరిశీలించిన సి పి ఎం నాయకులు.





ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణ పరిధిలోని ఎల్ 4 కాలనీ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన అపార్ట్మెంట్ లను గురువారం సి పి ఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న,ఆలకుంట మారుతీ, టీ.అయూబ్ ఖాన్ లు పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 2017 సంవత్సరము అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ గృహాల నిర్మాణం చేపట్టారని, ఆ తరువాత 2019 నుండి 2024 వరకు అధికారం లో వున్న వైసీపీ ప్రభుత్వం కూడా ఈ గృహాలని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయలేదన్నారు.ఇప్పుడు ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వ ము, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరు ఇప్పటికి ఇక్కడ కన్నెత్తి చూడలేదన్నారు,

### టీడ్కో గృహాల నిర్మాణం చేపట్టి దాదాపు ఎనిమిది సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్న, ఇప్పటికీ మూడు సార్లు ప్రభుత్వాలుమారిన,

ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి అయినప్పటికీ, పూర్తి కాకుండా అసంపూర్తిగా వున్న ఈ సముదాయలను ఇప్పటికైనా పేదలకి అందజేయాలనీ డిమాండ్ చేశారు.ఈ పనులు ప్రారంభం చేసినప్పటి నుండి ఇప్పుడుకి ముగ్గురు ముఖ్యమంత్రులు మారినరాని, అదేవిదంగ కాంట్రాక్టర్ లు కూడా ముగ్గురు మారటం జరిగినదని తెలిపారు. ఇక్కడ కనీస సౌకర్యాలు అయిన విద్యుత్, రోడ్డు, డ్రైనేజీ పనులు వంటివి ఇంకా చాలా దారుణంగా ఉన్నాయని, అంతే కాకుండా పనులకు వాడిన సామాగ్రి నాసిరకమైనది వినియోగించారని, ఇక్కడ పనులను పరిశీలించడం వలన మేము ప్రత్యక్షంగా చూసామన్నారు, లబ్ధిదారులు కి గృహాలని అందజేయకనే గోడలు కి పగుళ్ళు వచ్చాయని, వీటిలో పేదల నివాసం సాధ్యం కాదని అన్నారు, సమీపంలో వున్న ఎల్ 4- ఎల్ 3,కాలనీ లలో కూడా ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న మంచినీరు, వీధి లైట్లు, డ్రైనేజీ కాలువలు, మరియు కుక్కల బెడద కూడా అధికంగా ఉందని స్థానికులు నాయకులు కి తెలిపారు. ఇన్ని సమస్యలకి నిలయంగా వున్న ఈ ప్రాంతాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యటిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయన్నారు. ప్రజా సమస్యలు పై ఈ నెల 25 జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయము వద్ద జరిపే నిరసన కార్యక్రమానికి సి పి ఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పేదల తో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గుంపు హరి, సి పి ఎం నాయకులు వెంకటస్వామి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కాలువ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్ట్ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం

### అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు హామీ

### ప్రాజెక్టు ఆగిపోయిన విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన పరిటాల సునీత

### రైతులకు 14.50కోట్ల భూసేకరణ పరిహారం ఇవ్వాలన్న ఎమ్మెల్యే సునీత

### త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్న మంత్రి నిమ్మల రామానాయుడు



అనంతపురం : రాప్తాడు నియోజకవర్గానికి జీవనాడిగా ఉన్న జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కాలువను, సోమరవాండ్లపల్లి ప్రాజెక్ట్ ను త్వరలోనే పూర్తి చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రాజెక్టు విషయాన్ని రాప్తాడు ఎమ్మెల్యే ప్రస్తావించారు. రైతులకు సంబంధించిన పరిహారంతో పాటు ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారన్నది చెప్పాలని సునీత విజ్ఞప్తి చేశారు. తాగునీరు, సాగునీటి అవసరాల కోసం అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ ను రాప్తాడు నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జి.ఓ.నెంబర్ 59 ప్రకారం.. సుమారు 804 కోట్ల నిధులతో సోమరవాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు జీడిపల్లి-పేరూరు మధ్య 53 కిలోమీటర్లు కాలువ నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. సుమారు 28 శాతం మేర పనులు జరిగాయని, కాలువ నిర్మాణంతో పాటు నాలుగు పంపు హౌస్ లు, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులు చేశామన్నారు. అయితే 2019లో అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పక్కనపెట్టి కొత్తగా 3ప్రాజెక్టులను నిర్మిస్తామని గొప్పలు చెప్పిందన్నారు. కానీ ఒక ఎకరా భూసేకరణ కూడా చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. 53కిలోమీటర్ల కాలువతో పాటు 2జాలాశయాల నిర్మాణానికి ఒక వెయ్యి ఎకరాలకు పైగా భూసేకరణ అవసరం కాగా.. కేవలం 95 ఎకరాలకు 5 కోట్ల వరకు చెల్లించారన్నారు. ప్రస్తుతం 67 ఎకరాల భూసేకరణ చెల్లింపుల కొరకు 14.50 కోట్లు సీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు అప్లోడ్ చేశారన్నారు. ఈ నిధులు ఇవ్వడంతో పాటు ఇవాళ ఉన్న ధరలతో ఇంకా భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. వెంటనే ఈ పనులను ఎప్పటి లోగా ప్రారంభిస్తారో చెప్పాలని కోరారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించామన్నారు. ప్రస్తుతం మల్యాల నుంచి 2200క్యూసెక్కుల సామర్థ్యంతోనే కాలువ ఉందన్నారు. కానీ ఇప్పుడు 3850క్యూసెక్కులకు పెంచుతున్నట్టు చెప్పారు. అప్పుడు జీడిపల్లి జలాశయానికి ఎక్కువగా నీరు వస్తుందని.. ఈ నీటిని పేరూరు జలాశయం వరకు తరలిస్తామన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రైతులకు ఇవ్వాల్సిన 14.50కోట్ల పరిహారం కూడా త్వరలోనే అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా ఈ సమస్య తీసుకెళ్లామన్నారు. జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు డిస్ట్రిబ్యూటరీల ద్వారా అన్ని ప్రాంతాలకు నీరందించేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

టీడీపీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజుకు చెన్నేకొత్తపల్లి వాసుల విజ్ఞప్తి

ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి ఎంఎస్ రాజును కలిసిన గ్రామస్థులు

సాయం అందిస్తామని ఎంఎస్ రాజు హామీ




రాప్తాడు : రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలో ఉన్న పురాతన శ్రీ అహోబిల లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించాలని ఇటీవల గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నా. ఇందుకుగాను 1కోటి 25లక్షలతో అంచనాలు తయారుచేశారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొంతవరకు నిధులను.. సుమారు 20నుంచి 30శాతం నిధులు సమకూర్చుకుంటామని..మిగిలనది దేవాదాయ శాఖ నిధుల నుంచి కానీ లేక తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుంచి కానీ ఇవ్వాలని గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె గ్రామస్థులతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఉన్న ఎంఎస్ రాజును కలిశారు. ఆలయ పునర్నిర్మాణం గురించి ఆయన వివరించారు. టీటీడీ ద్వారా నిధులు వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై ఎంఎస్ రాజు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ అంశాన్ని చర్చించి నిధులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు...

# అసెంబ్లీలో స్పీకర్, మంత్రి లోకేష్ ను కలిసిన పరిటాల కుటుంబ సభ్యులు


అసెంబ్లీ సమావేశాల్ని చూసేందుకు వచ్చిన పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన పిల్లలతో పాటు స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారిని కలిసిన పరిటాల సునీత, జ్ఞాన

పరిటాల శ్రీరామ్ పిల్లల్ని ఆప్యాయంగా పలుకరించిన మంత్రి నారా లోకేష్









అమరావతి : అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పరిటాల కుటుంబ సభ్యులు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో సమావేశాల్ని చూసేందుకు పరిటాల సునీత సోదరి లక్ష్మీ, పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన, కుమారుడు జూనియర్ పరిటాల రవీంద్ర, కూతురు అమైరా రవీంద్ర అసెంబ్లీకి వచ్చారు. విజిటర్స్ గ్యాలరీలో కూర్చుని అసెంబ్లీ సమావేశాల్ని వీక్షించారు. మధ్యాహ్నం భోజన సమయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారిని కలిశారు. ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యుల్ని స్పీకర్ ఎంతో ప్రేమగా పలుకరించారు. కుటుంబసభ్యులందరి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. లోకేష్ వారిని ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ.. శ్రీరామ్ కుమారుడు, కూతుర్ని ఎత్తుకుని ముద్దాడారు. కుటుంబ సభ్యులు అంతా బాగున్నారా అంటూ లోకేష్ ఆరా తీశారు. మంత్రి లోకేష్ తో వారు ఫోటోలు దిగారు. స్పీకర్ తో పాటు మంత్రి లోకేష్ తమ కుటుంబసభ్యులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు

# 650-2లో స్థలాల అక్రమాలపై విచారణ జరగాలి.

-తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ప్లంబర్స్ అందరికి పట్టాలు ఇవ్వాలి.

-తహసీల్దార్ కార్యాలయంఎదుట సీపీఐ ధర్నా.



ధర్మవరం,: ధర్మవరం పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో 650-2లో అర్హులైన ప్లంబర్కు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. 650-2సర్వేనెంబరులో ప్లంబర్స్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. అక్కడ ఎవరైతే అనర్హులు ఉన్నారో వారి పట్టాలను తొలగించి అర్హులైన ప్లంబర్ కార్మికులకు న్యాయం చేయకపోతే ఈ నెల 24న సోమవారం ఆక్రమణ జరిగిన స్థలంలో ధర్నా చేపడతామన్నారు. 650-2 లో అక్రమాలపై విచారణ చేపట్టి అనర్హులుగా తేలితే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డి టి సురేష్ బాబు ధర్నా వద్దకు వచ్చి ఇప్పటికే కొన్నింటిని విచారించామని ఇందులో 12 మాత్రమే అనర్హులుగా గుర్తించామని మిగిలిన వాటిని విచారణ చేపడుతున్నామన్నారు. పూర్తి విచారణ అనంతరం ప్లంబర్స్ కు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ, నంబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజ్, చిన్న పాల్గొన్నారు.

# సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ, చేసిన జిల్లా న్యాయ సేవాధికారి.

-ఖైదీలకు అన్ని వసతులు సక్రమంగా ఉండాలి.

-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్.



ధర్మవరం : ఖైదీలకు అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అనంతపురం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి వారు ఖైదీలు ఉందు గదులను, వంట గదులను, పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీలతో కాసేపు మాట్లాడుతూ... మీకు ఎవరికైనా న్యాయవాదని పెట్టుకునే సోమత లేనియెడల ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అటువంటి వారు మీ జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.మీ సమస్యలు ఏమైనా ఉన్న యెడల నేరుగా గాని, సబ్ జైల్ సూపర్డెంట్ గాని తెలుపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నూర్ మొహమ్మద్ బాలసుందరి, జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డి, జైలు సిబ్బంది,పి ఎల్ వి షామీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల పాఠశాలల్లో 6 కి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి.

-మార్చి 22వ తేదీ నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోండి.

-బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు, ఎస్సీ, ఎస్టి, ఓబిసి, మైనార్టీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

-కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయములో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి.

-ప్రిన్సిపల్ ఎ .చంద్రకళ



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణములోని మోటుమర్ల గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఆరవ తరగతికి ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏ. చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2025-26 విద్యా సంవత్సరముకు గాను ప్రవేశాల కొరకు దరఖాస్తులను స్వీకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలదని తెలిపారు. కావున అనాధలు, తల్లి లేక తండ్రి లేని వారు,బడి బయట పిల్లలు, బడి మానివేసిన వారు, ఎస్సీ, ఎస్టీ ,ఓబీసీ, మైనారిటీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కలదని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు అధిక అవకాశం ఉందని, ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే ప్రవేశం కొరకు పరిగణలోకి తీసుకొనబడుతుందని తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులు వివరాలు తల్లిదండ్రుల ఫోన్లకు రాష్ట్రము నుండి నేరుగా మెసేజ్ ద్వారా పంపబడుతుందని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థిని తోపాటు తల్లిదండ్రుల యొక్క ఆధార్ కార్డులు, విద్యార్థిని ఫోటో, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, చిరునామా తో కూడిన సెల్ నెంబర్ తప్పక ఆన్లైన్లో జతపరచాలన్నారు. ఈ అవకాశాన్ని అవకాశమున్నవారు తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు మా పాఠశాలలో సంప్రదించవచ్చునని తెలిపారు.

# ప్రజలలో నమ్మకాన్ని కలిగించే విధంగా సంపూర్ణంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి.

- ప్రతి నెల జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, : సంపూర్ణంగా, పారదర్శకంగా ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల సమయంలో సమావేశాలు నిర్వహించడం జరిగేదని, అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్స్ అధికారులతో ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశానికి ప్రతి రాష్ట్రం నుండి కలెక్టర్ ను మరియు రిటర్నింగ్ అధికారులను హాజరు కావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికలను మరింత పారదర్శకంగా ఏ విధంగా చేయాలనే విషయంపై మరింత లోతుగా చర్చించడం జరిగిందని, అందులో భాగంగా భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఓటర్ జాబితాల సవరణ కార్యక్రమం సంబంధించి మరియు వివిధ ఎన్నికల అంశానికి సంబంధించిన జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి సలహాలు సూచనలు తెలియజేయుటకు ప్రతి నెల మొదటి వారంలో సమావేశం ఏర్పాటు చేయాలని, ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై నివేదికలను 20 తేదీ లోపల చీఫ్ ఎలక్షన్ అధికారులకు నివేదికలను పంపే విధంగా చూడాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం ముఖ్యఉద్దేశం ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనేదేనని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధించిన అంశాలనుగాని, సమస్యలను గానీ, సలహాలను తెలియజేసినచో వాటిని నమోదు చేసుకొని నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘమునకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి కొత్త ఓటును నమోదు చేసుకోవడానికి ఫారమ్ 6 , ఓటర్ లిస్ట్ నుంచి తొలగించుటకు ఫారమ్ 7, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు కొరకు పేరు, వయస్సు, పుట్టిన తేదీ, చిరునామా మార్పు తదితర అంశాలను ఫారమ్8 ద్వారా చేసే ప్రక్రియను జరుగుతున్నాయని తెలిపారు.అలాగే 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నడిచి పోలింగ్ స్టేషన్ కు రాకూడదనే ఉద్దేశంతో 800 కంటే ఎక్కువగా 1200 ఎక్కువ ఓటర్లు ఉంటే ఇంకొక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 2025లో ఉరవకొండ -1, తాడిపత్రి-2, అనంతపురం అర్బన్-8, రాప్తాడు-2, ఇలా కొత్తగా 13 పోలింగ్ స్టేషనులను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనదిని, ఇందులో అనంతపురం అర్బన్ నందు 1 పోలింగ్ స్టేషన్ మార్చడం జరిగిందని, తాడిపత్రి -2, అనంతపురం అర్బన్ -1, 3 పోలింగ్ స్టేషన్లను పేరు మార్చడం జరిగిందని తెలియజేశారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్య 2,226 గా ఉన్నవని తెలిపారు. ప్రతి నెల జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చిన వారందరికీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నటువంటి నివేదికలను ఇవ్వడం జరుగుతుందని, దానిలో అసెంబ్లీ మరియు పార్లమెంటరీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా, నాలుగు క్వాలిఫైయింగ్ తేదీలకు సంబంధించి ఎలక్టోరల్ రోల్ల తయారీ, ఎన్నికల చట్టాలు మరియు నియమాలలో సవరణలు, ఎన్నికల సేవల ఫారమ్లలో సవరణలు - 2022లో చేసిన సవరణలు, ఓటర్ల నమోదు నియమాలు 1960 కింద సూచించబడిన ఫారమ్లు, బల్క్ అప్లికేషన్ సూచనల సమర్పణ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీలు లు), బూత్ లెవల్ ఏజెంట్ల ) నియామకం, పోలింగ్ స్టేషన్ వివరాల హేతుబద్ధీకరణ తదితర వివరాలతో కూడిన నివేదికలు ఇవ్వడం జరుగుతుందని, ఈ విషయాలను మీరు అవగాహన కల్పించుకొని, సంపూర్ణంగా, పారదర్శకంగా ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అలాగే ఈఆర్ఓ వారి ఆధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో సవరణలు, మార్పులు, చేర్పులు చేయుటకు ఎలక్షన్ కమిషన్ కు మాత్రమే ఉంటుందని, వివిధ రాష్ట్రాలలో వివిధ సమయాలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, దానికి అనుగుణంగా కేంద్ర ఎన్నికల అధికారి అప్పుడప్పుడు సమావేశమై వారు తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రాలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులకు మీ పరిధిలో మీ నియోజకవర్గాలలో, మీప్రాంతాలలో మీకు ఉన్నటువంటి సమస్యలను, అంశాలను, సలహాలను ఈ సమావేశంలో చర్చించి రాష్ట్ర కేంద్ర ఎన్నికల దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి మంచి అవకాశమని తెలియజేశారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగపు తహసిల్దార్ యుగేశ్వరి దేవి, డిటి కనకరాజు, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి పార్టీ తరపున కే. నారాయణస్వామి, జనసేన పార్టీ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఇమామ్ వలి, వైఎస్ఆర్సిపి పార్టీ సి.సోమశేఖర్ రెడ్డి, సిపిఎం పార్టీ ఎం.బాల రంగయ్య, సిపిఐ రామాంజనేయులు, బిఎస్పి పార్టీ అంజయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!



రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు. ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు. ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి. క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయి. ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు. మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది. ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి. మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం సరిగ్గా రాకపోవడం.. మొదలైన సమస్యలతో బాధపడేవారు ఖర్జూరం తినడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు

# ప్రేమ విఫలం... యువకుడు ఆత్మహత్య.

-ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరించిందని...యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య.

ధర్మవరం, : తాను ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరిం చిందని ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం పట్టణంలోని గిర్రాజుకాలనీలో జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలమేరకు...గిర్రాజు కాలనీకి చెందిన లేట్ ధీనబంధుకుమారుడుబద్దెల ఓబునాథ్(35) అనే యువకుడు ఓ అమ్మాయిని ప్రేమించాడు. అయితే పెళ్లి చేసుకుందామని ఓబునాథ్ ఆ అమ్మాయిని అడిగాడు. దీంతో ఆ అమ్మాయి. పెళ్లికి నిరాకరించింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓబునాథ్ ఇంటిలో ఎవరు లేనిసమయంలో గవాచికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొద్ది సేపటి తరువాత బయటకు వెళ్లి కుటుంబసభ్యులు వచ్చారు. ఓబునాథ్ ఉరివేసుకుని ఉండటాన్ని గమనించి వెంటనే కిందకు దించగా అయితే అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటనాసలానికి చేరుకుని పరిశీలించి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పవన శక్తి ఉత్పత్తిని పెంచే పరిశోధనతో..!

చదువుకునే రోజుల్లోనే తమ మేధస్సుతో అద్భుతాలు సృష్టిస్తున్నారు కొందరు అమ్మాయిలు. శాస్త్రసాంకేతిక రంగాల్లో పరిశోధనలు చేస్తూ కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. భారత సంతతికి చెందిన దివ్య త్యాగి ఇదే కోవకు చెందుతుంది. చదువుకునే రోజుల్లోనే తమ మేధస్సుతో అద్భుతాలు సృష్టిస్తున్నారు కొందరు అమ్మాయిలు. శాస్త్రసాంకేతిక రంగాల్లో పరిశోధనలు చేస్తూ కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. భారత సంతతికి చెందిన దివ్య త్యాగి ఇదే కోవకు చెందుతుంది. ప్రస్తుతం పెన్సిల్వేనియా యూనివర్సిటీలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్లో మాస్టర్స్ చదువుతోన్న ఆమె.. ఏరోడైనమిక్స్లో మహామహులు సైతం పరిష్కరించలేని వందేళ్ల నాటి సమస్యను ఇటీవలే పరిష్కరించింది. తద్వారా గాలి మరల రూపకల్పనలో అధునాతన మార్గాలకు తెరతీసినట్లయింది. అంతేకాదు.. దివ్య చూపిన పరిష్కార మార్గం బ్రిటిష్ ఏరోడైనమిస్ట్ రూపొందించిన గాలి మరల నమూనాను మరింత మెరుగుపరిచేలా ఉందంటూ ఈ విశ్వవిద్యాలయం దివ్యపై ప్రశంసలు కురిపించింది. ఈ నేపథ్యంలో ఈ యంగ్ ట్యాలెంట్ గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..!

## పరిశోధనలే ప్రాణంగా!

వివిధ అంశాలపై పరిశోధనలు చేయాలని, కొత్త విషయాలు తెలుసుకోవాలని ఆరాటపడుతోంది నేటి యువత. దివ్య కూడా ఇలాంటి అమ్మాయే! భారత సంతతికి చెందిన ఆమె.. ప్రస్తుతం గ్రేటర్ ఫిలడెల్ఫియాలో నివసిస్తోంది. చిన్నతనం నుంచి విమానయానం, రక్షణ వ్యవస్థలు, అంతరిక్ష నౌకలు.. తదితర అంశాలపై ఆసక్తి చూపేదామె. ఈ మక్కువతోనే పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీలో 'ఏరోస్పేస్ ఇంజినీరింగ్'లో డిగ్రీ పూర్తిచేసిన దివ్య.. ప్రస్తుతం ఇదే యూనివర్సిటీలో, ఇదే విభాగంలో మాస్టర్స్ చదువుతోంది. మరోవైపు ఆయా అంశాలపై పరిశోధనలూ నిర్వహిస్తోందామె. ఈ క్రమంలోనే 'కంప్యుటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ (సీఎఫ్డీ)'లో కటింగ్ ఎడ్జ్ సాంకేతికతతో పలు ప్రయోగాలు చేస్తోంది దివ్య. ఇక మరోవైపు విమానయాన భద్రతను మెరుగుపరచడం పైనా దృష్టి పెట్టిన ఈ బ్రిలియంట్ లేడీకి ఈ క్రమంలో యూఎస్ నేవీ నుంచి పూర్తి సహకారం కూడా అందుతోంది.

వందేళ్ల నమూనాకు కొనసాగింపుగా!

అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూ దివ్య నిర్వహించే పరిశోధనలు.. ఈ రంగంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతుంటాయి. అలా గాలి మరల పనితీరుపై ఆమె చేసిన పరిశోధన ఈ అంశంలో వందేళ్ల నాటి గణిత సమస్యకు పరిష్కారం చూపింది. పవన శక్తిని యాంత్రిక శక్తిగా మార్చడంలో గాలి మరలు ఎంత వరకు సమర్థంగా పనిచేస్తాయన్న అంశంపై బ్రిటిష్ ఏరోడైనమిస్ట్ సుమారు వందేళ్ల క్రితం పరిశోధనలు చేశారు. ఈ క్రమంలోనే ఓ నమూనాను సైతం రూపొందించారు. అయితే గాలి ఒత్తిడి వల్ల టర్బైన్ రోటర్పై ఎలాంటి ప్రభావం పడుతుంది? ఈ ఒత్తిడితో గాలి మరల బ్లేడ్లు ఎలా వంగి ఉంటాయి?.. వంటి కీలకమైన అంశాలపై ఈ నమూనా దృష్టి సారించలేకపోయింది. దీంతో ఇదే అంశంపై దృష్టి పెట్టింది దివ్య. తన పరిశోధనల్లో భాగంగా వీటికి సరైన పరిష్కార మార్గాలు కనుక్కోవడంలో సఫలీకృతురాలైంది. ఇలా దివ్య పరిశోధనలు గాలి మరల రూపకల్పనలో అధునాతన మార్గాలకు తెరతీసినట్లయింది. అంతేకాదు.. విండ్ టర్బైన్ల శాస్త్రానికి సంబంధించి పూర్తి స్థాయి అవగాహన వచ్చేలా, ఆయా అంశాల్ని సులభంగా అర్థం చేసుకునేలా ఈ యువ శాస్త్రవేత్త పరిశోధన ఉన్నట్లు.. ఈ రంగంలో రాణించాలనుకొనే భవిష్యత్ తరాల వారికి ఇది మరింత ఉపయోగకరమని.. ఈ అధ్యయనంలో దివ్యకు గైడ్ చేసిన తెలిపారు. ఈ పరిశోధనకు సంబంధించిన థీసిస్ 'విండ్ ఎనర్జీ సైన్స్' అనే జర్నల్లో ప్రచురితమైంది. 'ఉత్తమ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ థీసిస్'గానూ ఘనత సాధించింది. ఇలా దివ్య పరిశోధనకు గుర్తింపుగా ' కూడా దక్కింది.

ఉత్పత్తి ఎక్కువ.. ఖర్చు తక్కువ!

అయితే తాను చేసిన ఈ పరిశోధన భవిష్యత్తులో పవన శక్తి ఉత్పత్తిని పెంచడంలో, దానికయ్యే ఖర్చుల్ని తగ్గించడంలో దోహదం చేస్తుందని చెబుతోంది దివ్య.'ఒక పెద్ద గాలి మర శక్తిని 1 శాతం పెంచడం వల్ల టర్బైన్ విడుదల చేసే విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com